


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

శుక్రవారం 23 జనవరి 2026 8 పేజీలు




# జిల్లాల పునర్విభజనకు రంగం సిద్ధం






**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:**
తెలంగాణ రాష్ట్రంలో జిల్లాల పునర్వ్యవస్థీకరణపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన తాజా ప్రకటన రాష్ట్ర రాజకీయ, పరిపాలనా వర్గాల్లోనే కాకుండా సామాన్య ప్రజల్లోనూ విస్తృత చర్చకు దారితీసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయాల మేరకు రాష్ట్రంలో జిల్లాల సంఖ్యను 10 నుంచి 33కు పెంచిన విషయం తెలిసిందే. ఆ సమయంలో "ప్రజలకు పాలన మరింత చేరువ కావాలి" అన్న ఉద్దేశంతో జిల్లాల విభజన జరిగిందని ప్రభుత్వం పేర్కొంది. అయితే కాలక్రమేణా ఈ విభజన వల్ల ఏర్పడిన పరిపాలనా అసమతుల్యతలు, ప్రజాప్రతినిధులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, భౌగోళిక అసౌకర్యాలు ఇప్పుడు కొత్త ప్రభుత్వ దృష్టికి వచ్చాయి.

- శాస్త్రీయ ప్రాతిపదికన జిల్లాల సరిహద్దుల పునర్నిర్మాణం
- రిటైర్డ్ జడ్జివిశ్రాంత అధికారులతో ప్రత్యేక కమిటీ
- ఆరు నెలల్లో నివేదిక - ఆపై కీలక నిర్ణయాలు
- ప్రస్తుత 33 జిల్లాలపై సమగ్ర అధ్యయనం
- ఒక్క నియోజకవర్గం-నాలుగు జిల్లాల సమస్యకు పరిష్కారమా?
- జనాభా, భౌగోళిక సౌలభ్యం ఆధారంగా కొత్త సర్దుబాటు
- ఏ జిల్లాలు కొనసాగుతాయి? ఏవి విలీనమవుతాయి?
- ప్రజల మధ్య చర్చకు దారితీసిన సీఎం ప్రకటన
- జిల్లాల పటంలో మార్పులు తప్పవా?

2లో

## బాలికలను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దాలి

### - కేజీబీవీ, మోడల్ స్కూల్స్ నిర్వాహకులకు కలెక్టర్ హితవు

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:**
కస్తుర్బా గాంధీ విద్యాలయాలు, మోడల్ స్కూల్స్ లో చదువుకుంటున్న ప్రతి బాలికను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దుతూ, వారి బంగారు భవిష్యత్తు కోసం బాటలు వేయాలని జిల్లా పాలనాధికారి ఇలా త్రిపాఠి నిర్వాహకులకు హితవు పలికారు. విధులను సమర్ధవంతంగా నిర్వర్తిస్తూ, వృత్తిపరమైన నైపుణ్యాలను మెరుగుపర్చుకోవడం, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సవాళ్ళను సాధికారతతో దీటుగా ఎదుర్కోవడం, బాలికల్లో మానసిక స్థైర్యం పెంపొందించడం, నాయకత్వ లక్షణాలను కలిగి ఉండడం తదితర అంశాలపై కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లు, మోడల్ స్కూల్స్ కేర్ టేకర్లు, వార్డెన్లకు విద్యా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కపిల హోటల్ లో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం సందర్శించారు. ఈ నెల 19 నుండి 23 వరకు ఐదు రోజుల పాటు ఆయా అంశాలలో అందిస్తున్న శిక్షణ గురించి విద్యా శాఖ అధికారులు కలెక్టర్ కు వివరించారు. క్షేత్రస్థాయిలో కేజీబీవీ బాలికలకు ఎదురైన పలు సున్నితమైన సమస్యలను పరిష్కరిస్తూ, వారిని మానసికంగా (మిగతా 2లో)




## త్రాగునీటి సరఫరా

## స్పెషల్ డ్రైవ్ చేపట్టాలి..



### - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**
అత్యవసర సేవలు, సాక్ష్యాలు, సందేహాలకు టోల్ ఫ్రీ నెంబర్ 1916 కు కాల్ చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. తాగునీటి సరఫరా - వేసవి కార్యాచరణ ప్రణాళిక, (మిగతా 2లో)

## నేడే వసంత పంచమి

### - చదువుల తల్లి సరస్వతి దేవి

**సూర్య మోపాల్**
జ్ఞాన ప్రదాయని సరస్వతి దేవి ఆవిర్భావించిన విశిష్ఠ దినన్నే శ్రీ పంచమి, వసంత పంచమి, మదన పంచమి పేర్లతో పిలుచుకుంటాం. అమ్మ ప్రణవ రూపాన్ని మల్లె, మంచు, చంద్రబింబం, ముత్యాల్లా స్వచ్ఛమైన తెల్లని వస్త్రాలు ధరించి వీణపాణిగా, తెల్ల తామరపై ఆశీసురాలైన ఓ సరస్వతి దేవి మా అజ్ఞానాన్ని తొలగించి మమ్ము రక్షించు అంటూ పూజిస్తారు. చందన, కర్పూర పరిమళాలతో వెలుగొందుతూ సూర్యుడిలా ప్రకసించే మహిమ గల తల్లీ మమ్ము (మిగతా 2లో)



# జిల్లాల పునర్విభజనకు రంగం సిద్ధం

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:** ఈ నేపథ్యంలోనే సీఎం రేవంత్ రెడ్డి జిల్లాల పునర్వ్యవస్థీకరణపై సమగ్ర అధ్యయనం కోసం రిటైర్డ్ జడ్జి, విశ్రాంత సీనియర్ అధికారులతో కూడిన ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ కమిటీకి కనీసం ఆరు నెలల సమయం ఇచ్చి, శాస్త్రీయంగా అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం కోరనుంది. ఆ నివేదిక ఆధారంగానే రాష్ట్రంలో మరోసారి జిల్లాల విభజన లేదా విలీనంపై నిర్ణయం తీసుకుంటామని సీఎం స్పష్టం చేశారు.

**- జిల్లాల విభజనలో లోపాలేంటి?**

ప్రస్తుత జిల్లాల నిర్మాణంలో ప్రధాన సమస్యగా మారిందేమిటంటే---ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గం నాలుగు జిల్లాల్లో విస్తరించి ఉండటం. దీని వల్ల ఎమ్మెల్యేలకు, అధికారులకు సమన్వయం కష్టంగా మారిందని సీఎం పేర్కొన్నారు. అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు, సమీక్ష సమావేశాల్లో స్పష్టత లేకుండా పోతుందని ఆయన అభిప్రాయం. అంతేకాకుండా డివిజన్ స్థాయిలో, జిల్లా స్థాయిలో మండలాల జనాభా సమానంగా లేకపోవడం కూడా పెద్ద సమస్యగా మారింది. కొన్ని జిల్లాల్లో జనాభా అత్యధికంగా ఉండగా, మరికొన్ని జిల్లాలు తక్కువ జనాభాతో పరిమితమయ్యాయి. ఇది నిధుల కేటాయింపు, సిబ్బంది నియామకాల్లో అసమానతలకు దారి తీస్తోంది.

**- ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉదాహరణ**

జిల్లాల పునర్వ్యవస్థీకరణపై చర్చకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రధాన ఉదాహరణగా నిలుస్తోంది. ఒకప్పుడు ఒకే జిల్లా గా ఉన్న కరీంనగర్‌ను బీఆర్ఎస్ ప్రభుత్వం నాలుగు జిల్లాలుగా విభజించింది---కరీంనగర్, పెద్దపల్లి, సిరిసిల్ల, జగిత్యాల. విభజన సమయంలో ప్రజలకు పాలన చేరువ అవుతుందన్న ఆశలు ఉన్నప్పటికీ, ప్రస్తుతం కొంతమేర అసంతృప్తి వ్యక్తమవుతోంది. కొన్ని మండలాలు భౌగోళికంగా దూరంగా ఉన్న జిల్లా కేంద్రాలకు వెళ్లాల్సి రావడం, అభివృద్ధి పనుల్లో ప్రాధాన్యత తగ్గిందన్న భావన, జిల్లా స్థాయి కార్యాలయాల మధ్య సమన్వయ లోపం వంటి అంశాలు ప్రజల్లో చర్చనీయాంశంగా మారాయి.

**- ప్రజల్లో సందేహాలు -- జిల్లాలు ఉంటాయా? పోతాయా?**

సీఎం ప్రకటనతో రాష్ట్రవ్యాప్తంగా "ఏ జిల్లాలు కొనసాగుతాయి? ఏ జిల్లాలు విలీనమవుతాయి?" అన్న సందేహాలు మొదలయ్యాయి. ముఖ్యంగా చిన్న జిల్లాలు కొనసాగుతాయా లేదా అన్న అంశంపై ఊహాగానాలు వెల్లువెత్తుతున్నాయి. అయితే ప్రభుత్వం మాత్రం ఇప్పటివరకు ఎలాంటి తుది నిర్ణయం తీసుకోలేదని, పూర్తిగా కమిటీ నివేదిక ఆధారంగానే నిర్ణయాలు ఉంటాయని స్పష్టం చేస్తోంది. రాజకీయ ప్రయోజనాలకోసం కాకుండా, పూర్తిగా శాస్త్రీయంగా, పరిపాలనా సౌలభ్యం, ప్రజల అవసరాల ఆధారంగా నిర్ణయాలు తీసుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి చెబుతున్నారు.




**- ముందు దారి ఏంటి?**

రాబోయే ఆరు నెలలు తెలంగాణ పరిపాలనా భవిష్యత్తుకు కీలకంగా మారనున్నాయి. కమిటీ అధ్యయనం, నివేదిక, ప్రజాభిప్రాయం, రాజకీయ సమీకరణలు–కలిసి జిల్లాల పటాన్ని మార్చే అవకాశముంది. ఒకవేళ పునర్వ్యవస్థీకరణ జరిగితే, అది కేవలం జిల్లాల సంఖ్య మార్పుకే పరిమితం కాకుండా మండలాల సర్దుబాటు, డివిజన్ల పునర్నిర్మాణం వరకు వెళ్లే అవకాశం ఉంది. మొత్తానికి, సీఎం రేవంత్ రెడ్డి చేసిన ఈ ప్రకటన తెలంగాణలో కొత్త పరిపాలనా చర్చకు తెరలేపింది. ప్రజలకు నిజంగా ఉపయోగపడేలా, పాలన మరింత సులభంగా, సమర్థవంతంగా మారుతుందా? లేక మరోసారి రాజకీయ విమర్శలకు దారి తీస్తుందా? అన్నది కాలమే తేల్చాలి.

# బాలికలను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దాలి

**(మొదటి పేజీ తరువాయి)**

కుంగుబాటుకు గురి కాకుండా తీసుకున్న చర్యల గురించి ఈ సందర్భంగా పలువురు స్పెషల్ ఆఫీసర్లు ఆయా ఉదంతాల గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కేజీబీవీలు, మోడల్ స్కూళ్ళు బాలికల సామాజిక, మానసిక వృద్ధికి వికాస కేంద్రాలుగా దోహదపడాలని, కేవలం చదువులోనే కాకుండా అన్ని అంశాలలో విద్యార్థినులను ప్రతిభావంతులుగా తయారు చేయాలని నిర్వాహకులకు ఉద్బోధించారు. బాలికలు అనేక సమస్యలతో సతమతం అవుతారని, వారి పట్ల ఆప్యాయతను చూపితే తమ ఇబ్బందులను నిర్భయంగా చెప్పుకుంటారని, తద్వారా వాటిని పరిష్కరించేందుకు వీలవుతుందన్నారు. విద్యార్థినుల మానసిక స్థితి, ప్రవర్తనను గమనిస్తూ వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించాలని కలెక్టర్ సూచించారు. బాలికలపై లైంగికపరమైన దాడులకు సంబంధించిన కేసులలో ఎక్కువగా దగ్గరి సంబంధీకులే అఘాయిత్యాలకు ఒడిగడుతున్నందున, గుడ్ టచ్ -- బ్యాడ్ టచ్ గురించి ప్రతి బాలికకు పరిపూర్ణమైన అవగాహన కల్పించాలన్నారు. సానుకూల దృక్పథంతో వారు ముందుకు సాగేలా విద్యార్థి దశ నుండి వారి ఆలోచనలను తీర్చిదిద్దుకునేలా కృషి చేయాలన్నారు. నేటి సమాజంలో బాలురు, బాలికలు అనే అంతరం చూపకుండా నైతికత, సత్ప్రవర్తన విషయంలో అమ్మాయిల తరహాలోనే అబ్బాయిలకు కూడా తల్లిదండ్రులు సమాన స్థాయిలో ఆంక్షలు అమలు చేయాల్సిన అవసరం ఉందని కలెక్టర్ ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. కేజీబీవీలు, మోడల్ స్కూళ్ళలో అవసరమైన సదుపాయాల కల్పనకు ప్రత్యేక చొరవ చూపుతానని, ఎలాంటి వసతులు కావాల్సి ఉన్నా తన దృష్టికి తేవాలని నిర్వాహకులకు సూచించారు. శిక్షణ తరగతులలో నేర్చుకున్న అంశాలు కేజీబీవీ, మోడల్ స్కూళ్ళ నిర్వహణను మెరుగుపరుస్తూ, బాలికల అభ్యున్నతికి దోహదపడాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పి.అశోక్, నిజామాబాద్, కామారెడ్డి, మంచిర్యాల జీసీడీఓలు భాగ్యలక్ష్మి, సుకన్య, విజయలక్ష్మి, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లు, మోడల్ స్కూల్స్ కేర్ టేకర్లు, వార్డెన్లు పాల్గొన్నారు.

# త్రాగునీటి సరఫరా స్పెషల్ డ్రైవ్ చేపట్టాలి..

**(మొదటి పేజీ తరువాయి)**

కంపోస్ట్ షెడ్ వాడకం ఈజీఎస్ నర్సరీ, తోటల పెంపకం, జి పి ఆస్తుల నిర్వహణ, ఇందిరమ్మ ఇల్లు, పారిశుధ్యం, పన్ను వసూలు డి సి బి సిసి ఛార్జీల చెల్లింపు ట్రాక్టర్ ఈఎంఐ చెల్లింపు తదితర ఎజెండా అంశాల పై గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో ఏపీ ఎల్.బి ఎస్ ఈఎం బి, లు/ డి ఈ లు ఎంబిలు, డిఆర్డిఓ, సీఈవో జడ్పీ డి పి ఓ, పి డి హౌసింగ్, డి ఎల్ పి ఓఎంపీడీఓ లు, ఎం పి ఓ లు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు ఎజెండా అంశాల పై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాబోయే వేసవి ని దృష్టిలో ఉంచుకొని గ్రామాలలో ప్రజలకు స్వచ్ఛమైన త్రాగు నీరు అందించడమే లక్ష్యంగా స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. వేసవిలో త్రాగు నీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి అన్నారు. మండలాలలో ఈ నెలాఖరు లోపల మండల అధికారులు, సర్పంచ్ లతో సమావేశం జరుపుకొని ఫిబ్రవరి 1....2026 నుండి తేది20,ఫిబ్రవరి 2026 వరకు వివిధ గ్రామాల వారీగా స్పెషల్ డ్రైవ్ అక్షన్ ప్లాన్ తయారు చేసుకొవాలనీ గ్రామంలో వార్డుల వారీగా బోర్లు, హాండ్ పంప్ లు, ఓవర్ హెడ్ ట్యాంక్ లు పైప్ లైన్ లు పూర్తీ స్థాయిలో తనిఖీ చేయాలని ఆదేశించారు. పని చేయని మోటార్లు, పైప్ లైన్ లీకేజిలు, బ్రేక్ డౌన్ లను వెంటనే గుర్తించి మరమ్మత్తులు చేయాలని , త్రాగు నీటి ట్యాంక్ లను శుభ్రపరచి తప్పనిసరిగా క్లోరినేషన్ చేయాలని , అవసరమైన చోట అద్దె బోర్లు, ప్రత్యామ్నాయంగా నీటి వనరులు సిద్ధం చేసుకోవాలని అన్నారు. త్రాగు నీటి సమస్యలపై నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనుల లో మద్నూర్ 75 శాతం పూర్తి చేసుకుందని, జిల్లాలో మొదటి స్థానం లో ఉందని, మిగతా 25 శాతం త్వరగా పూర్తి చేయాలని అన్నారు. డిఆర్డిఓ ద్వారా నర్సరీలను ఏర్పాటు చేసి ప్లాంటేషన్, తదితర వాటి ఏర్పాట్లు చేయాలని తెలిపారు.

ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ మదన్ మోహన్ (లోకల్ బాడీ), ఆర్.డబ్లు.ఎస్. ఎస్.ఇ. రాజేందర్ కుమార్, జడ్.పి. సి.ఇ.ఓ. చందన్ నాయక్, ఆర్.డబ్లు.ఎస్. ఇ.ఇ. లు, తదితరులు పాల్గొన్నారు.

## కారు ప్రమాదంలో బాలుడు మృతి

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం మోతే గ్రామం వద్ద బైపాస్ రోడ్డు సమీపంలో షిఫ్ట్ కారులో ఇంతియాజ్ అనే వ్యక్తి ప్రయాణం చేస్తూ అజాగ్రత్తగా వాహనాన్ని నడిపి కారు వెనకాల ఆడుకుంటున్న ఏడాదిన్నర వయసు గల గౌరవ్ అనే బాలుడిని ఢీకొనగా తీవ్ర గాయాలు కావడంతో కుటుంబ సభ్యులు ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు. బాలుడు చికిత్స పొందుతూ ప్రభుత్వ ఆసుపత్రి లో మరణించాడని తెలిపారు. ఈ విషయంపై బాలుడు తండ్రి శేఖర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## న్యూసెన్స్ కింద ఒకరికి రెండు రోజులు జైలు శిక్ష

**సూర్య రెంజల్**

మద్యం మత్తులో న్యూసెన్స్ చేసిన ఒకరికి రెండు రోజులు జైలు శిక్ష విధించినట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. ఎస్సై కథనం మేరకు వివరాల్లోకి వెళ్తే రెంజల్ మండలంలోని దూపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్ గౌడ్ అనే వ్యక్తి తాగిన మైకంలో మద్యం మత్తులో 100కు కాల్ చేసి న్యూసెన్స్ చేయడంతో, అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచగా, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ శేష తల్ప సాయి న్యూసెన్స్ క్రింద రెండు రోజులు జైలు శిక్ష విధించినట్లు ఎస్సై తెలిపారు.

## కుటుంబ కలహాలతో ఒకరిపై దాడి తీవ్ర గాయాలు..

**సూర్య- నవీపేట్**



కుటుంబ కలహాలు ఒక వ్యక్తిపై దాడికి దారితీసాయి. మండలంలోని స్టేషన్ ఏరియా పంచాయతీ పరిధిలో ఈ ఘటన చోటుచేసుకుంది. గ్రామస్తులు, స్థానిక ఎస్సై శ్రీకాంత్ తెలిపిన వివరాల మేరకు స్టేషన్ ఏరియా పంచాయతీ పరిధిలో నివాసముండే డోల్వన్ రాము కు అదే గ్రామానికి చెందిన సంధ్యతో 15 సంవత్సరాల క్రితం వివాహం జరుగగా కుమారుడు, కుమార్తె ఉన్నారు. నాలుగు నెలల క్రితం ఇద్దరి మధ్య మనస్పార్థాలు ఏర్పడడంతో సంధ్య పుట్టింటికి వెళ్ళిపోయింది. సంధ్య సోదరుడు బానవత్ రమేష్ ఇంటి నిర్మాణంలో భాగంగా సంధ్య కూలీ పనికి వెళ్తున్న విషయాన్ని తెలుసుకున్న డోల్వన్ రాము బుధవారం మధ్యాహ్నం అత్తగారింటికి వెళ్లి కూలి పని ఎందుకు చేస్తున్నావని భార్యను నిలదీసి ఇంటికి రావాలని బలవంత పెట్టిన రాకపోయేసరికి రాము తన ఇంటికి తిరిగి వెళ్ళాడు. తర్వాత పెద్దమనుషులు నచ్చ చెప్పడంతో సంధ్య భర్త ఇంటికి వెళ్ళింది. విషయం తెలుసుకున్న దేవేందర్, రమేష్, బన్సీలాల్ రాము ఇంటికి వెళ్లి అతని పై దాడి చేశారు. దేవేందర్ రోకలిబండతో రాము తలపై బలంగా కొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. గాయాలైన రాము ను 108 అంబులెన్స్ లో జిల్లా కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. రాము వదిన లక్ష్మీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

## నేడే వసంత పంచమి

**(మొదటి పేజీ తరువాయి)**

అనుగ్రహించు అని పూజిస్తారు ఎందరో కవులు, కళాకారులు సరస్వతి మాతను ప్రార్టించిన తర్వాతనే తమ కార్యకలాపాలు చేపడతారు. సరస్వతి మాతను ఎవరు ప్రార్థించిన ఆ అమ్మ కటాక్ష విక్షణాల కోసమే, సరస్వతి దేవి చేతుల్లోని వీణ సంగీతానికి, పుస్తకం వేద విజ్ఞానానికి, అక్ష మాల తపస్సుకు చిహ్నాలు, హంస వాహనం వివేకానికి గుర్తు. ఈ వర్ణన స్వచ్ఛతకు, సృజనాత్మకతకు సంకేతం. మఘా శుక్ల పంచమి విద్యారంబానికి కళలు అభ్యసిశీచడానికి ఉత్తమ దినమని చెబుతారు. ఈ రోజు బాసర సరస్వతి దేవి ఆలయంలో అక్షరబ్యాసం చేస్తారు. వసంత పంచమి ఒక పండుగ మాత్రమే కాదు, జీవితాన్ని సృజనాత్మకంగా, సానుకూలంగా మలచుకొని పకృతి మనకు ఇచ్చే సందేశం. సకల కళాధిదేవత, వేదవాణి అయిన ఆ విధాత రాణిని పూజించడం వలన లౌకిక, ఆలౌకిక జ్ఞానం వస్తుంది.

## పేరుకుపోయిన చెత్త ....

**- మేతగా తింటున్న పశువులు... పశువుల ప్రాణాలకే ప్రమాదం!**

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి మున్సిపల్ పరిధిలో గల విద్యా నగర్ లో ఎక్కడి చెత్త అక్కడే ఉండడం చేత పశువులకు మేతగా మారిన వైనం.. పట్టించుకోని మునిసిపాలిటీ సిబ్బంది చెత్త కుప్పలలో ఉన్నటువంటి వ్యర్థ పదార్థాలతో పశువుల ప్రాణాలకే ప్రమాదంగా మారింది, దయచేసి మున్సిపల్ సిబ్బంది చెత్తను తొలగించాలని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు.

# సీసీ కెమెరాల ఏర్పాటు అభినందనీయం

## - ఎ ఎ స్పీ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి పట్టణంలోని వినాయక నగర్ కాలనీ లో సీసీ కెమెరాలు గురువారం రోజున ఏ ఎస్ పి చైతన్య రెడ్డి ప్రారంభించారు. అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న వినాయక నగర్ కాలనీ ప్రజలను అభినందించిన ఏఎస్పీ చైతన్య రెడ్డి కామారెడ్డి జిల్లా కేంద్రంలో వినాయక నగర్ కాలనీలో సీసీ కెమెరాలు చైతన్య రెడ్డి ప్రారంభి ంచడం జరిగింది ఏ ఎస్ పి చైతన్య రెడ్డి మాట్లా డుతూ కాలనీ వాసులందరూ ఇంటికి తల 1500 రూపాయలు కలెక్ట్ చేసుకొని సొంతగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం అభినంద నీయం ప్రతి కాలనీ తమ రక్షణ కోసం సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకొని పోలీసులకు



సహకరించవలసిందిగా కోరారు. సీఐ నరహరి సహకారంతో సీసీ కెమెరాలును ఏర్పాటు చేసు కోవడం జరిగింది సిఐ నరహరి మాట్లాడు తూ చెప్పగానే స్పందించి సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకున్నందుకు కాలనీవాసులు అందరికీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో కాలనీ అధ్యక్షులు చింతల లింగం మాట్లాడుతూ ప్రస్తుతం 12 కెమెరాలను కాలనీలో ఏర్పరచడం జరిగింది రెండో విడతలో ఇంకొక 20 కెమెరాలను ఏర్పాటు చేసుకుంటామని కాలనీ వాసుల అందరి సహకారంతో ఈ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగింది వినాయక నగర్ కాలనీలో ఏ కార్యక్రమమైనా అందరూ కలిసి నిర్వహించడం వల్ల అందరికీ ఆదర్శంగా నిలు స్తున్నామని కాలనీ అధ్యక్షులు చింతల లింగం చెప్పారు ఈ కార్యక్రమంలో కాలనీ కోశాధికారి డాక్టర్ ఏ. సునీల్ కుమార్ కాలనీ ప్రధాన కార్యదర్శి షాదుల్లా, అడ్వకేట్ తిరుపతి,రామకృష్ణ రాజు,రంజిత్, కే శ్రీనివాస్, నరేష్ రెడ్డి, తిరుపతి రెడ్డి, కమలాకర్ రెడ్డి, రిపోర్టర్ సంజీవ్, నరసయ్య, దత్తు ప్రవీణ్ రమేష్ శ్రీనివాస్ పొన్నాల, కిషన్, స్వామి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ పాఠశాలలపై ఆర్టీఐ దాఖలు

### -11 అంశాలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించిన కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్

**సూర్య కామారెడ్డి జిల్లాప్రతినిధి**

జిల్లా వ్యాప్తంగా ఉన్న కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు (కేజీబీవీ) పాఠశాలలకు సంబ ంధించిన కీలక సమాచారాన్ని కోరుతూ కౌన్సిల్ ఫర్ సిటిజెన్ రైట్స్ ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) ద్వారా దరఖాస్తు చేయడం జరిగింది. మొత్తం 11 అంశాలపై వివరాలు అందజేయాలంటూ సంబంధిత విద్యాశాఖ అధికారులను కోరారు. ఈ ఆర్టీఐలో ముఖ్యంగా జిల్లా వ్యాప్తంగా ఎన్ని కేజీబీవీ పాఠశాలలు ఉన్నాయన్నది, ఆయా పాఠశాలల్లో ఉద్యోగ ఖాళీలు ఉన్నాయా లేదా, ఖాళీలు ఉంటే వాటి భర్తీకి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుందన్న అంశాలపై స్పష్టమైన సమాచారం కోరారు. అలాగే ఎంతమంది రెగ్యులర్ ఉద్యోగులు, ఎంతమంది కాంట్రాక్ట్ బేసిస్‌పై పనిచేస్తున్నారన్న వివరాలను కూడా అడిగారు. అదేవిధంగా ప్రతి కేజీబీవీ పాఠశాలలో సీసీ కెమెరాలు ఉన్నాయా?



ఉంటే ఎన్ని పాఠశాలల్లో ఏర్పాటు చేశారన్నది, పీఎం శ్రీ పథకం కింద ఎన్ని పాఠశాలలకు నిధులు మంజూరయ్యాయన్న అంశాలపై కూడా సమాచారం ఇవ్వాలని ఆర్టీఐలో పేర్కొన్నారు. అంతేకాకుండా అన్ని పాఠశాలల వారీగా విద్యార్థుల సంఖ్య వివరాలను కూడా అందిం చాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ నార్త్ జోన్ ఇన్?చార్జ్ కరీముద్దీన్ గారు మాట్లాడుతూ, తమ సంస్థ రెండు రాష్ట్రాలలో దాదాపు 20 వేల మంది వాలంటీర్లతో స్వచ్ఛందంగా పనిచేస్తోందని తెలిపారు. ప్రజల్లో సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించేందుకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ప్రజా ప్రయోజనార్థం అనేక కార్యక్రమాలను కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ ఆధ్వర్యంలో చేపడుతున్నామని ఆయన వెల్లడిం చారు. కౌన్సిల్ ఫర్ సిటిజం రైట్స్ ఆధ్వర్యంలో దాదాపు సమాచార హక్కు చట్టం క్రింద ఇరు రాష్ట్రాలలో 150 గ్రామాలలో రికార్డు తనిఖీలు నిర్వహించింది అని తెలియజేశారు. కేజీబీవీ పాఠశాలల నిర్వహణ, సదుపాయాలు, భద్రత, సిబ్బంది నియామకాలపై స్పష్టత రావాలనే ఉద్దేశంతో ఈ ఆర్టీఐ దాఖలు చేశామని, ప్రభు త్వం పారదర్శకంగా సమాచారం ఇవ్వడం ద్వారా విద్యా వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇట్టి కార్యక్రమంలో సంస్థ సభ్యులు కరీముద్దీన్ తో పాటు శ్రావణ్ కుమార్, రాజు పాల్గొన్నారు.

# బి ఎల్ టి యు నుండి సిఐటియు యూనియన్ లో చేరిన ప్యాకింగ్ కార్మికులు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




కామారెడ్డి జిల్లా లోని రాహుల్ బీడీ కంపెనీ (దీపక్ బీడీ కంపెనీ) ప్యాకర్స్ 11 మంది ప్యాకింగ్ కార్మికులు తెలంగాణ బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కార్యదర్శి కరోల్ల సత్యం సమక్షంలో సిఐటి యు లో చేరడం జరిగింది గత కొన్ని సంవత్సరాలుగా యజమా న్యం అనేక ఇబ్బందులు పెట్టిన ఎవరు పట్టించుకోక సమస్యని చెప్పినప్పు డల్లా ఏదో ఒక సాకు చెప్తూ దాటివేయడం వలన కార్మికులు సిఐటియు చేస్తున్న కార్యక్రమాలు పోరాటాలకు ఆకర్షితులై సిఐటియు లో చేరారు. ఈ కార్యక్రమంలో ప్యాకర్స్ ఎండి ఖదీర్ బాలకిషన్ జగదీష్ జీవన్ నర్సింలు శ్రీనివాస్ స్వామి మల్లయ్య రాజం తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**సూర్య మోపాల్**

ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలను ఎసచ్ వో సుస్మిత పేర్కొన్నారు. నర్సింగ్ పల్లి లోని ఓ కల్యాణ మండపంలో ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. మద్యం తాగి వాహనం నడపవద్దని సూసించారు. అనంతరం మోపాల్ వరకు ఆటో డ్రైవర్లతో ర్యాలీ చేపట్టి అటుగా వచ్చిన వాహనదారులకు గులాబీ పువ్వులు అందించి రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ప్రజలు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేసిన సర్పంచ్

**సూర్య రెంజల్**



తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలైన ఆడబిడ్డలకు ఆర్థికంగా ఆదుకునేందుకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందించడం హర్షనీయమని సర్పంచ్ షేక్ గయసోద్దీన్ అన్నారు. గురువారం రెంజల్ మండలంలోని కందకుర్తి గ్రామానికి చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందజేసినట్లు సర్పంచ్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుపేదలైన ఆడబిడ్డలకు ఆర్థికంగా అండగా ఉండేందుకై వారి కుటుంబాలకు భరోసాగా నిలుస్తూ షాది ముబారక్, కళ్యాణ లక్ష్మి ద్వారా ఒక్క లక్ష వెయ్యినూటపదాఆరు రూపాయలను అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుకను మంజూరు చేయాలి

**సూర్య,బీర్కూర్**



ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు గురువారం సర్పంచ్ రేంజర్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో తహసిల్దార్ సవాయి సింకు వినతి పత్రాన్ని అందజేశారు. ఇసుక లేకపోవడంతో నిర్మాణాలు అసంపూర్తిగా మిగిలి పోతున్నాయని గతంలో ఇసుకను మంజూరు చేయాలని విన్నవించిన పట్టించుకోవడంలేదని ఇసుకను గ్రామ మంజీరా నుండి అనుమతులు ఇవ్వకపోతే పెద్ద ఎత్తున ధర్నా చేపడతామని లబ్ధిదారులు తెలిపారు. స్పందించిన తహసిల్దార్ సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని ఆయన తెలిపారు.

## ఏక రూప దుస్తులు పంపిణి చేసిన సర్పంచ్

**సూర్య బాల్కొండ**



బాల్కొండ మండలం నాగపూర్ గ్రామంలో అంగన్వాడి కేంద్రాలలో ఏకరూప దుస్తులు సర్పంచ్ పోలేపల్లి హేమలత పిల్లలకు పంపిణి చేసారు ఈకార్యక్రమంలో సర్పంచ్ పోలేపల్లి హేమలత-లక్ష్మి నారాయణ ఉప సర్పంచ్ ఎంబరీ నర్సయ్య విద్యా కమిటీ చైర్మన్ గంగానర్సయ్య, యుపిఎస్ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు రవి గ్రామ పంచాయతీ కార్యదర్శి వికాస్ అంగన్వాడి టీచర్ లు కృష్ణవేణి శ్యామల పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను ప్రారంభించిన సర్పంచ్

**సూర్య బాల్కొండ**



బాల్కొండ మండలం శ్రీరాంపూర్ గ్రామంలో మహాత్మ గాంధీ జాతీ య గ్రామీణ ఉపాధిహామీ పనుల ను నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ నల్లగొండ పద్మ ఎర్రన్న, ఉప సర్పంచ్ పెద్ది విలాస్ చేతుల మీదుగా ప్రారంభిం చారు,ఈ సందర్భంగా నూతన నర్సరీ మొక్కల పెంపన్ని ప్రారంభించారు ఈ కార్య క్రమం సర్పంచ్ నల్లగొండ పద్మ ఎర్రన్న, ఉప సర్పంచ్ పెద్ది విలాస్ ఫీల్డ్ అసిస్టెంట్ రాజేందర్ ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు

## రాజంపేటలో ప్రారంభమైన సీఎం కప్ ట్రోఫీ పోటీలు

**సూర్య రాజంపేట**




రాజంపేట గ్రామంలో నిర్వహించిన సీఎం కప్ ట్రోఫీ పోటీల్లో భాగంగా గురువారం జరిగిన కబడ్డీ పోటీల్లో పిట్ల గల్లి టీం విజేతగా నిలిచింది. ఈ సందర్భంగా ఎంపీడీవో బాలకృష్ణ . సెక్రటరీ అశోక్ కుమార్,పాల్గొని గెలు పొందిన క్రీడాకారులను అభినందించారు. వారు మాట్లాడుతూ క్రీడలు యువతలో క్రమశిక్షణ, శారీరక దృఢత్వం పెంపొందిస్తాయని పేర్కొన్నారు. గ్రామస్థాయిలో ఇలాంటి క్రీడా పోటీలు యువత ప్రతిభను వెలికి తీస్తాయని తెలిపారు.

## సౌత్ క్యాంపస్ ను సందర్శించిన టి.యు ఉపకులపతి

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని బి టి ఎస్ చౌరస్తా వద్ద ఉన్న తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని సౌత్ క్యాంపస్ ను ఉపకులపతి ప్రొఫెసర్ యాదగిరి రావు,రిజిస్ట్రార్ యాదగిరి తో కలిసి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా మహిళల హాస్టల్ లో పెండింగ్ పనులు పర్యవేక్షించారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన పనులు పూర్తి చెయ్యాలని ఇంజనీర్ వినోద్ ను ఆదేశించారు. మహిళా హాస్టల్ సమస్యలను తన దృష్టికి ఎప్పటికప్పుడు తీసుకురావాలని హాస్టల్ వార్డెన్ సునీత కు సూచించాడు. ఈ కార్యక్రమంలో సౌత్ క్యాంపస్ ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్ గౌడ్, అధ్యాపకులు తదితరులున్నారు.

## ప్రతి ఒక్కరూ నేత్రాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**సూర్య- బిక్కనూర్**



ప్రతి ఒక్కరూ తమ నేత్రాల పట్ల ప్రత్యే క శ్రద్ధ తీసుకోవాలని, మండల ంలోని జంగంపల్లి గ్రామ సర్పంచ్ శ్రీవాణి వాసు యాదవ్ చెప్పారు. గురువారం గ్రామస్తుల సౌకర్యార్థం లయన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నేత్ర వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అవసరము న్నవారికి కంటి అద్దాలు పంపిణీ చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమ ంలో ఉప సర్పంచ్ప్రకాష్ గౌడ్,వార్డు సభ్యులు కొండం సుజాత,కుమ్మరి జ్యోతి భాను ప్రకాష్, నాయకులు బాలచంద్రం, పుల్లూరి శివలింగం, నేత్ర వైద్య సభ్యులు, గ్రామ పంచాయతీ సెక్రెటరీ సిద్ధి రాములు గ్రామస్తులు పాల్గొన్నారు

# కామారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు గెలుస్తాం

## - జనసేన కోఆర్డినేటర్ మచ్చ సుధాకర్

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**

రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీ మెజార్టీ స్థానాలు గెలుచుకుంటామని. జనసేన పార్టీ ఉమ్మడి జిల్లాల కోఆర్డినేటర్ మచ్చ సుధాకర్ తెలిపారు. ఆయన గురువారం నాడు కామారెడ్డి జిల్లా కేంద్రంలో జనసేన పార్టీ కార్యకర్తల ముఖ్య సమావేశానికి హాజరై మాట్లాడారు గురువారం నాడుజనసేన పార్టీ మున్సిపల్ ఎన్నికల సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. పార్టీ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు ధన బలంతో కాదు ప్రజా బలంతో గెలుస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.. కామారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీ పోటీ చేస్తుందని ప్రకటించారు. ఈ సందర్భంగా పోటీ చేసే అభ్యర్థుల వివరాలు తెలిపారు కామారెడ్డి



జిల్లా క్రీడా అధ్యక్షుడు నర్సా గౌడ్ 8వ వార్డు,9వ వార్డ్ కోల శరత్ కుమార్, శ్రీకాంత్ 46వ వార్డు, దివ్య 14వ వార్డులు గా పోటీ చేయ డానికి దరఖాస్తు చేశారు పలు వార్డుల్లో పోటీ చేయనున్న కౌన్సిలర్ అభ్యర్థులతో చర్చించారు. జనసేన అధినేత ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారికి తెలంగాణపై ప్రత్యేక అభిమానం ఉందని ఆయన అన్నారు కొండగట్టు అంజన్న ఆశీర్వాదంతో తెలంగాణలో జనసేన పార్టీ రెపరెపలాడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు మున్సిపల్ ఎన్నికల్లో ప్రతి కార్య కర్త సైనికులుగా పనిచేసే పార్టీ అభ్యర్థి గెలుపు నకు కృషి చేయాలని ఆయన జనసేన పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు మున్సిపల్ ఎన్నికలు ఆరంభం మాత్రమేనని రాబోయే జెడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల్లో కూడా జనసేన పార్టీ పోటీ చేస్తుందని ఆయన తెలిపారు కామారెడ్డి మున్సిపాలిటీ ఎన్నికల్లో జనసేన పార్టీ బలోపేతం, దిశగా గెలుపు దిశగా ప్రతి కార్యకర్త పనిచేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్ 42% ప్రకటించకుండ కపట ప్రేమ చూపిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

**సూర్య బాల్కొండ**



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లో రాక ముందు కామారెడ్డి డిక్లరేషను లో బీసీ లపై కపట ప్రేమ కల్గి బోలెడన్ని వాగ్దానలు ఇచ్చి తీరా అధికారం లోకి వచ్చిన తర్వాత వాగ్దానాలు మర్చిపోయి మీనావేశాలు వేస్తున్నారు.బీసీ లకు ఏమైతది అని వాళ్ళు ఏమి చేయరు, ప్రభుత్వం ను ఎదురించలేరు అని భావించుచున్నారు.అది ప్రభుత్వ భ్రమ మాత్ర మే. ఉద్యోగ, విద్య లో 42% రిజర్వేషన్లు అమలు చేస్తామని చెప్పి, అది అమలు కాక ముందే స్థానిక సర్పంచ్ ఎన్నికలు జరిపి, మళ్ళీ మున్సిపల్ ఎన్నికలు జరపాలని సిద్ధం అవుతు న్నారు. పంచాయతీ ఎన్నికల్లో ప్రభు త్వం ఇచ్చిన జి. ఒ. 56 ప్రకారం వాస్తవం గా రిజర్వేషన్ 17.39% మాత్రమే అమలు అయినాయి, ఫలితాలు మాత్రం 52% సర్పంచ్లు గెలిచి నారు. అంటే బీసీ సామాజిక కుటుంబంలో ఐక్యత ఏర్పడి సంగటిత ంగా ఉన్నారని ఇపుడైనా ప్రభుత్వం గమనించాలి. మున్సి పాలిటీ ఎన్నికల్లో 32% రిజర్వేషన్ తో ఎన్నికలు జరపాలని చూస్తున్నారు, అంటే పంచాయతీ ఎన్నికల్లో మోసం చేసి ఇపుడు మున్సిపాలిటీ ఎన్నికల్లో మరోసారి మోసం చేయాలనీ చూస్తున్నారు. ప్రభుత్వం ఇలా బీసీ లపై చిన్నచూపు చుస్తే రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రభుత్వనికి తగిన బుద్ధి చెపుతారు అని, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి మూర్తి ఒక ప్రకటన తెలియజేసారు.

## బాసర పుణ్యక్షేత్రానికి మహాపాదయాత్ర

**సూర్య,బీర్కూర్**



వసంత పంచమిని పురస్కరించుకుని బాసర పుణ్యక్షేత్రానికి మహా పాదయాత్రగా బీర్కూరు మండలం నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలి వెళ్లారు. ఉదయం హనుమాన్ మందిరం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి పాదయాత్రను ప్రారంభించారు. ఈ పాదయాత్రకు మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం శ్యామల జెండా ఊపి ప్రారంభించారు. ప్రతి సంవత్సరం మహాపాదయాత్రగా తరలి వెళ్తామని గత 11 సంవత్సరాల నుండి జ్ఞాన సరస్వతి అమ్మవారిని వసంత పంచమి రోజు దర్శనం చేసుకుని వస్తామని పాదయాత్ర సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధర్మ తేజ, హనుమాన్ మందిరం ఆలయ కమిటీ చైర్మన్ లింగం గురుస్వామి, పాదయాత్ర కమిటీ అధ్యక్షులు సుధాకర్ యాదవ్, సభ్యులు శశికాంత్, శివ యాదవ్, బాలకృష్ణ, భూమయ్య నారం శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## ఇసుక వేలం ప్రకటన

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండలం వెంకటాపూర్ గ్రామంలో గత కొద్దిరోజుల క్రితం సీజ్ చేసిన ఇసుక డంప్ లను ఈనెల 27న మంగళవారం వేలం వేయనన్నట్లు తాసిల్దార్ శ్రీకాంత్ తెలిపారు తహసిల్దార్ కార్యాలయం నందు నిర్వహించ బడుతుందని అన్నారు. కావున ఆసక్తి గలవారు తాసిల్దార్ కార్యాలయానికి వచ్చి వేలంలో పాల్గొనవలసిందిగా తెలిపారు.

## ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించేలా చూడాలి

**సూర్య రెంజల్**



ప్రయాణం చేసే సమయంలో ప్రయాణికులు ట్రాఫిక్ నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించేలా తల్లిదండ్రులకు సూచించాలని ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. గురువారం రెంజల్ మండలంలోని తెలంగాణ మైన్షరి రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రత వారోత్సవాల్ల భాగంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... నిజామా బాదు పోలీస్ కమిషనర్ గారి ఆదే శాల మేరకు అరైవ్ అలైవ్ అనే ప్రో గ్రాం లో భాగంగా ప్రజలకు రోడ్డు భద్రత మీద అవగాహన కల్పించడం జరిగింది. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రజలు టూ వీలర్ మీద పోయే టప్పుడు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని, తాగి వాహనాలు నడపడం, పరిమితికి మించి ప్యాసింజర్లను నింపి ఆటోలు నడపవద్దని, ట్రాఫిక్ నిబం ధనలను పాటించాలని, ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని ఎస తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో తహసిల్దార్ శ్రవణ్ కుమార్,ఎంపీడీవో కమలాకర్, విద్యాశాఖ అధికారి ఆంజనేయులు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మాజీ ఎంపీపీ మోబిన్ ఖాన్, ప్రిన్సిపల్ అర్షియ నజ్మా, పోలీస్ సిబ్బంది ప్రవీణ్, సోఫీ, నీరజ, రాశి విద్యార్థినిలు పాల్గొన్నారు.

## మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో దరఖాస్తులకు ఆహ్వానం


**సూర్య రెంజల్**



తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల మరియు కళాశాలలో దరఖాస్తులకు ఆహ్వానం పలికినట్లు మండల విద్యాశాఖ అధికారి ఆంజనేయులు, తహసిల్దార్ శ్రావణ్ కుమార్ తెలిపారు. గురువారం రెంజల్ మండలంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో ఐదవ తరగతి నుండి పదవ తరగతి వరకు 2026- 2027 సంవత్సరానికి ఆన్లైన్ నమోదు ప్రక్రియను ప్రారంభించినట్లు వారు తెలిపారు. అలాగే బ్యాక్ లాక్ వేకెన్సీ లో ఉన్నటువంటి తరగతులకు కూడా ఆన్లైన్లో నమోదు చేసుకోవాలన్నారు. ఇంటర్మీడియట్ కూడా ఆన్లైన్లో నమోదు చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎంపీడీవో కమలాకర్, ఎస్సై చంద్రమోహన్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు మోబిన్ ఖాన్, ప్రిన్సిపల్ ఆర్షియా నజ్మా, ఎంపీ ఓ రఫీ హైమద్, మైనార్టీ సోదరులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను ప్రారంభించిన ఉప సర్పంచ్

**సూర్య బాల్కొండ**



బాల్కొండ మండలం నాగపూర్ గ్రామంలో మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పనులను నూతనంగా ఎన్నికైన ఉప సర్పంచ్ ఎంబరి నర్సయ్య చేతుల మీదుగా ప్రారంభించారు,ఈ సందర్భంగా ఉపాధి హామీ,పనులు నూతనంగా నిర్మించబోయే నర్సరీని ప్రారంభించరు ఈకార్యక్రమంలో ఏపీఓ ఇందిరా, ఉప సర్పంచ్ ఎంబరీ నర్సయ్య కార్యదర్శి వికాస్ లక్ష్మీనారాయణ టీప రవీందర్ ఫీల్డ్ అసిస్టెంట్ గంగాధర్ పాల్గొన్నారు

## రక్తదాతలు..ప్రాణదాతలే

### - సిఐ సంపత్ కుమార్

**సూర్య- బిక్కనూర్**



అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేసే రక్తదాతలు ప్రాణదాతలని సీఐ సంపత్ కుమార్ చెప్పారు.జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల కార్యక్రమంలో భాగంగా గురువారం టోల్ ప్లాజా వద్ద రక్తదాతల సమూహం,ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని సీఐ ప్రారంభించారు. ఈ సందర్భంగా 26 మంది రక్తదానం చేశారు. రక్తదానం చేసిన యువకులను సీఐ సంపత్ కుమార్ అభినందించారు.వైద్యరంగం ఎంతగా అభివృద్ధి చెందిన రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవని, సకాలంలో రక్తం అందక ఎంతో మంది ప్రాణాలు కోల్పోవడం జరిగిందని అన్నారు.కామారెడ్డి రక్తదాతల సమూహం, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ చేస్తున్న సేవలు అభినందనీ యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు,జిల్లా అధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్,టోల్ ప్లాజా మేనేజర్లు ప్రకాష్, దుర్గా ప్రసాద్,ఐవిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొంతి సుధాకర్, కోశాధికారి కస్వ వెంకటేష్,ఉపాధ్యక్షులు రాజూరి మనోహర్,జిల్లా ఆధ్యాత్మిక విభాగ అధ్యక్షుడు ఎల్లంకి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు

## రెంజర్ల విద్యార్థులకు షూ, సాక్స్ వితరణ

**సూర్య బాల్కొండ / ముప్కాల్**



ముప్కాల్ మండలం రెంజర్ల గ్రామం లోని ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు రిక్కల రాజారెడ్డి సుమారు 25వేల రూపాయల విలువగల షూ,సాక్సులను అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులు చదివి గొప్ప ప్రయోజకులు కావాలని ఆయన ఆకాంక్షించారు .ఈ కార్యక్రమంలో దాత రిక్కల రాజారెడ్డి, మాజీ సర్పంచ్ రాజారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జక్కుల రవికుమార్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు ప్రతిభ పరీక్ష

**సూర్య- బిక్కనూరు**



మండల కేంద్రంలోని ఎస్వీ గార్డెన్స్‌లో బుధవారం పదో తరగతి విద్యార్థులకు మండల స్థాయి ప్రతిభ పరీక్ష నిర్వహించారు. మండల కేంద్రానికి చెందిన జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్ ఆధ్వర్యంలో ప్రతిభ పరీక్షలను నిర్వహించారు. ఈ పరీక్షకు అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల నుండి సుమారు 420 మంది విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భ ంగా గడ్డం మల్లేష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, వారిని ఉన్నత శిఖరాలకు చేర్చే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన చెప్పారు.మండల స్థాయిలో టాప్‌లో నిలిచిన వారిని ప్రత్యేకంగా సత్కరిస్తామని వెల్లడించారు. ఎంపికైన విద్యార్థు లను హైదరాబాద్‌లోని ఎన్ఆర్ఎస్సీ విజ్ఞాన ప్రదర్శనకు, అలాగే జీడి మెట్లలోని ఆజాద్ ఇంజనీరింగ్ సందర్శనకు తీసుకెళ్లనున్నట్లు వివరి ంచారు.ఈ కార్యక్రమంలో సిఐ సంపత్ కుమార్,ఎంఈఓ రాజా గంగారెడ్డి,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్, ఉపాధ్యాయులు, సిఐ మల్లేష్ స్నేహితులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏపీఎం బదిలీ

**సూర్య-నవీపేట్**

మండలంలో ఐకెపి ఎపిఎంగా విధులు నిర్వహిస్తున్న మహేష్ కుమార్ గురువారం బదిలీపై మోస్రా మండలానికి వెళ్లారు. మోస్రా మండలంలో ఏపీఎంగా విధులు నిర్వహిస్తున్న గంగాధర్ మండలానికి బదిలీపై రావడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీఎం మహేష్ కుమార్ మాట్లాడుతూ. గత ఆరు నెలలుగా ఐకెపి ఎపిఎంగా విధులు నిర్వహించిన తనకు సహకరించిన ప్రభుత్వ ఉద్యోగులు, ఐకెపి సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, మీడియా మిత్రులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఉపాధి హామీ పథకం పేరును మార్చొద్దు

## - గాంధీజీ పేరు తొలగించడం అనైతికం

### -ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు

**సూర్య నిజాంసాగర్**

కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్చ వద్దని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు అన్నారు. గురువారం జుక్కల్ నియోజకవర్గం లోని మద్నూర్ మండల కేంద్రంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ సెక్రటరీ సచిన్ సావంత్, కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ లు హాజరయ్యారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం పేరును వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ గా మార్చడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. వీబీ జీ రామ్ జీను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పథకం పేరు నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించడం అనైతికమని అన్నారు. గాంధీజీ పేరు తొలగించడం ద్వారా గాంధీజీ ఆలోచనలు, విలువల పట్ల కేంద్ర ప్రభుత్వానికి ఉన్న వ్యతిరేక వైఖరి స్పష్టంగా కనిపిస్తోందని ఆరోపించారు. మొదటి నుంచే ఈ పథకం నరేంద్ర మోదీ ప్రభుత్వానికి ఇష్టం లేదని, అందుకే దశలవారీగా బలహీనపరిచే కుట్రలకు తెరలేపుతోందన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ



ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించి, ప్రజలకు ఉపాధి హక్కును, గ్రామ పంచాయతీలకు పాలనా హక్కులను తిరిగి కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజల ఉపాధి హక్కును కాలరాస్తూ, గ్రామ పంచాయతీలకు రాజ్యాంగ బద్ధంగా లభించిన అధికారాలను నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. మహాత్మా గాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయ్మెంట్ గ్యారంటీ యాక్ట్ స్థానంలో తీసుకొచ్చిన వీబీ జీ రామ్ జీ చట్టం గ్రామీణ ప్రజల జీవితాలపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతోందని పేర్కొన్నారు. గతంలో ఉపాధి హామీ చట్టం ద్వారా ప్రతి కుటుంబానికి సంవత్సరానికి 100 రోజుల పని హక్కు ఉండేదని, ప్రస్తుతం వీబీ జీ రామ్ జీ చట్టం వల్ల కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసి బడ్జెట్ కేటాయించినప్పుడే పని లభించే పరిస్థితి ఏర్పడిందని ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ఆరోపించారు. ఇది ప్రమాదకరమైన విధాన మార్పు అని స్పష్టం చేశారు. ఇది గ్రామీణ పేదల సంక్షేమాన్ని దెబ్బతీసే తిరోగమన చర్య అని అభివర్ణించారు. ముఖ్యంగా పథకం నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. ఇది కేవలం పేరు మార్పు కాదని, గాంధీజీ స్ఫూర్తితో వచ్చిన ఈ పథకం తాత్విక పునాదుల పై చేసిన దాడి అని ఆరోపించారు. గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం, సమాజంలోని అర్హులైన ప్రతి వ్యక్తికి ప్రాధాన్యత ఇవ్వాలన్న ఆయన ఆశయాలకు ఈ చట్టం ప్రతీక అని గుర్తుచేశారు. ఇప్పటి వరకు ఉపాధి హామీ పథకంలో అసంఘటిత కార్మికుల వేతనాల భారాన్ని దాదాపుగా కేంద్రమే భరిస్తుండగా, కొత్త విధానంలో కేంద్రం ప్రభుత్వం 60 శాతం, రాష్ట్రాలు 40 శాతం భరించాలని ప్రతిపాదించారని దీని వల్ల పేద రాష్ట్రాల పై తీవ్ర ఆర్థిక భారం పడుతుందని, వేతనాల చెల్లింపులో జాప్యం జరిగి పథకం నిర్వీర్యం అయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ విధానాలు గ్రామీణ పేదలను, రాష్ట్రాలను శిక్షించే విధంగా ఉందని ఆక్షేపించారు. ఉపాధి హామీ పథకం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఆధార స్తంభం వంటిదని, దీనిని బలహీనపరచడం దేశాభివృద్ధికి ఏ మాత్రం మంచిది కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సెక్రటరీ సచిన్ సావంత్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్, స్థానిక మండల నాయకులు, అధికారులు, ప్రజలు, ఉపాధి హామీ కూలీలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డి సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించితనిఖీ చేసిన జిల్లా ఎస్ పి రాజేష్ చంద్ర

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

వార్షిక తనిఖీలలో భాగంగా కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, గురువారం రోజున ఎల్లారెడ్డి సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సర్కిల్ కార్యాలయ ఆవరణలో మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణపై సందేశాన్ని ఇచ్చారు. తదుపరి సర్కిల్ కార్యాలయ రికార్డుల నిర్వహణ, ఆవరణ పరిశుభ్రతను నిశితంగా పరిశీలించిన ఎస్పీ రాజేష్ చంద్ర దర్యాప్తులో ఉన్న గ్రేవ్ కేసుల ప్రగతిని సమీక్షించారు. ఎలాంటి కేసులు పెండింగ్‌లో ఉండ కుండా సత్వర చర్యలు తీసుకోవాలని, నేరాలు జరిగిన ప్రాంతాలను సర్కిల్ మ్యాప్‌లో స్పష్టంగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీసు ఉద్యోగం అనేది కేవలం వృత్తి మాత్రమే కాదని, అది బాధ్యత మరియు సేవా భావంతో కూడుకున్నదని అన్నారు. ప్రతి అధికారి తమ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు, ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ నిబద్ధతతో పనిచేయాలని




సూచించారు. గ్రేవ్ కేసుల్లో నాణ్య మైన దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేయాలని, అవసరమైన చోట టెక్నికల్ సపోర్ట్ వినియోగించుకోవాలని తెలిపారు. సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్‌లను తరచూ సందర్శించి కేసుల పురోగతిని సమీక్షిస్తూ ఎస్హెచ లకు ఎప్పటికప్పుడు తగిన మార్గదర్శకాలు ఇవ్వాలని అధికారులను కోరారు. నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలుపుతూ, సర్కిల్ పరిధిలోని కేడి సస్పెక్ట్ మరియు రౌడీ షీటర్ల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని ఎస్పీ ఆదేశించారు. ఆస్తి సంబంధిత నేరాలు చోటుచేసుకునే ప్రాంతాలను "క్రైమ్ హాట్ స్పాట్స్"గా గుర్తించి భద్రతను బలపరచాలని, నేరాల నిరోధానికి, ఛేదనకు సిసి కెమెరాల వినియోగాన్ని మరింత విస్తృతం చేయాలని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్న ప్రాంతాలను "బ్లాక్ స్పాట్స్"గా గుర్తించి, అక్కడ ర్యాంబుల్ స్ట్రిప్స్, ఇసుక డ్రమ్ములు సూచిక బోర్డులు వంటి ముందస్తు ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజల నుండి 'డయల్ 100' కాల్ అందిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకు నేలా పోలీస్ స్టేషన్ సిబ్బంది స్పందన వేగాన్ని పెంచాలని, బ్లూకోల్ట్స్ మరియు పెట్రోల్ వాహనాలు 24x7 గస్తీ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. రాజారెడ్డి కి సూచించారు. సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్‌లను తరచూ తనిఖీ చేస్తూ, సిబ్బంది పని తీరును పర్యవేక్షిస్తూ ప్రజలకు మరింత సత్వర సేవలు అందించే దిశగా కృషి చేయాలని ఆదేశించారు. ఈ వార్షిక తనిఖీ కార్యక్రమంలో ఎల్లారెడ్డి డియస్పి యస్. శ్రీనివాస్ రావు, ఎల్లారెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. రాజరెడ్డి, సర్కిల్ పరిధిలోని ఎస్సైలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**సూర్య-నవీపేట్**



అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ ముఖ్య సలహాదారు సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు లబ్ధిదారులకు అందజేశారు. మండలంలో గల యంచ గ్రామంలో సర్పంచ్ బేగరి సాయిలు, కాంగ్రెస్ నాయకులు ధర్మాజీ చేతులమీదుగా గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ. వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ, వైద్యపరంగా ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు చెందిన వారు సకాలంలో చికిత్స పొందేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందిస్తున్న నిధులను నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రవీణ్ యాదవ్, నాగారావ్, చందర్ లక్ష్మణ్, రాజారెడ్డి, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## "సీఎం-- కప్" ఆటలు గర్గుల్ గ్రామంలో ప్రారంభం

### -అధిక సంఖ్యలో హాజరైన విద్యార్థులు

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి మండలం గర్గుల్ క్లస్టర్ లోని సీఎం కప్ 2025 కు సంబంధించి గ్రామపంచాయతీ గేమ్స్ ను ఈరోజు తేదీ 22 జనవరి 2026వ రోజున ఉదయం 9 గంటల నుండి జడ్పీహెచ?స్ గర్గుల్ పాఠశాలలో ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో గర్గుల్ గ్రామ సర్పంచ్ చింతల దివ్య రవితేజ గౌడ్ గారు ఎంపీడీవో హెప్సిభా గారు పాఠశాల హెడ్మాస్టర్ ఎల్లయ్య గారు స్పెషల్ ఆఫీసర్ సంతోష్ రావు గారు డిస్టిక్ యూత్ అండ్ స్పోర్ట్స్ ఆఫీసర్ రంగ వెంకటేశ్వర్ గౌడ్ గారు గ్రామ ఉపసర్పంచ్ ప్రవీణ్ గారు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ నోముల మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు ప్రారంభించిన సర్పంచ్

**సూర్య లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని పోల్కంపేట్ గ్రామంలో గురువారం గ్రామ సర్పంచ్ దివిటి రమేష్ ఉపాధి హామీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వర్షాకాలంలో భారీ వర్షాలకు చెరువు కట్ట తెగి రైతుల పంట పొలాల్లో ఇసుక మేటలు పెట్టడం జరిగిందన్నారు. ఉపాధి హామీలో భాగంగా ఇసుక మేటలను తీసివేయడం జరుగుతుందని తెలిపారు. ఉపాధి హామీ క్షేత్ర సహాయకుడు క్షేత్రస్థాయిలో ఉండి పనులు చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లలిత విట్టల్, వార్డు సభ్యులు బండారి హెమలత వెంకటరెడ్డి, తలారి శ్రీనివాస్, సాతెల్లి సాయిలు, కర్రె సామ్రాట్, బాసు సాయిలు, బసని సుశీల నల్ల పోశయ్య, ఉపాధి హామీ క్షేత్రస్థాయికుడు మర్రి వెంకటేశం, గ్రామస్తులు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## టీఎన్జీవోస్ క్యాలెండర్ పంపిణీ

**సూర్య వేల్పూర్**




వేల్పూర్ మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో గ్రామ సమన్వయ కర్తల సమావేశంలో డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు .టీఎన్జీవోస్ ఉపాధ్యక్షుడు మాణిక్యం మాట్లాడుతూ టీఎన్జీవోస్ యూనియన్ ఉద్యోగులందరి సమస్యలపై నిరంతరం పోరాడుతు ఉద్యోగుల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళుతుందని తెలియజేయడం జరిగింది. అత్యధికంగా సభ్యత్వాలు కలిగిన అతిపెద్ద యూనియన్ గా టీఎన్జీవోస్ యూనియన్ గుర్తింపు పొందిందని ఈ సందర్భంగా తెలియజేశారుఈ కార్యక్రమంలో డియంజి లు భోజన్న, మాధవరావ్, సీసీ లు వెన్న మురళి, సాయన్న, రాధ సరళ లక్ష్మీ సునీత మండలంలోని అన్ని గ్రామ ల గ్రామ సమన్వయకర్తలు పాల్గొన్నారు.

## ఆదివాసీల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య మాక్లూర్**



మండలంలోని మాదాపూర్ గ్రామంలో "తోటి ఆదివాసీల ఆత్మీయ సమ్మేళనం" గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆదివాసీల రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కురిసింగ వేణు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సామాజిక అవసరాలు గిరిజనులకు తెలిసినట్టుగా ఎవరికి తెలియవని, ఆ విషయంలో వారిని చూసి నేర్చుకోవలన్నారు. అలాగే సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవాలన్నారు. విద్యార్థులకు ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో అవకాశాలు కల్పించాలని అన్నారు. ఆదివాసీలు అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. ఈ కార్యక్ర మంలో సర్పంచ్ బేగరి రవి, డిటీడివో నాగరావు, ఆత్రం జగన్, ఎంపీడీవో బ్రహ్మానందం, రాష్ట్ర ఉపాధ్యక్షుడు భిక్షపతి, సభ్యులు సురేష్, నారాయణ, భోజన్న, రాజు, దుర్గేష్, గంగారాం, ప్రభాకర్, లక్ష్మణ్, మాణిక్యం, రాము, పాల్గొన్నారు.

## పోటీ పరీక్షల పుస్తకాలు అందజేసిన డా. సంతోష్ గౌడ్

**సూర్య బీబీపేట్**



మండల కేంద్రం లో గురువారం నాడు గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు, యువతకు పోటీ పరీక్షల పుస్తకాలను అందజేశారు. వారు మాట్లాడుతూ ఈ యెక్క పుస్తకాలు చాలా ఉపయోగపడతాయన్నారు. అంతే కాకా ఈ గ్రంథాలయాన్ని ఉపయోగించుకొని మరెందరు. ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోసు శివకుమార్, శ్రీకాంత్, రాజు, ఫణి భూషణ్, రఘు, భరత్ తదితరులు ఉన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేస్తాం

**సూర్య,భీమ్‌గల్**

మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేస్తామని జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి అన్నారు. పట్టణంలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో మున్సిపల్ ఎన్నికల సన్నాహక సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బి.ఆర్.ఎస్ పార్టీ ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజలకుబీఆరస్, కాంగ్రెస్ పార్టీలు ఒకరు దొంగలు అయితే మరొకరు గజ దొంగలు అన్నారు. బీఆరస్ అవినీతి పై ఆరోపణలు చేసిన కాంగ్రెస్ నాయకులు ప్రస్తుతం నోరు మెదపక పోవడం చూస్తే కేసీఆర్ అవినీతిలో ఎంత వాట ఉందొనని అనుమానం వస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన పథకాలను కాంగ్రెస్ నాయకులు మేము చేస్తున్నామని చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు. నిత్యం ప్రజల ముందు ఉండే సీసీ రోడ్స్, సన్నబియ్యం, సిలెండర్లు తదితర



పథకాలు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నావేనన్నారు. నిరుపేదల వైద్యం కోసం ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా రూ 5 లక్షల వైద్యం కేంద్రం అందజేస్తుందని అన్నారు. దేశాన్ని, రాష్ట్రాన్ని 27 ఏండ్లు పాలించిన ప్రధాని నరేంద్ర మోడీ కి స్వంత ఇల్లు లేదని, అనతి కాలంలో నే కాంగ్రెస్, బీఆరస్ నాయకుల ఆస్తులు ఎలా పెరుగుతున్నాయని ప్రశ్నించారు. బీజేపీ అంటేనే అభివృద్ధి అని పేర్కొన్నారు. బీజేపీ ఎం చేసిందని అంటున్న పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తో చర్చకు సిద్ధం అని సవాల్ విసిరారు. బాల్కొండ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏలేటి మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆరస్ నాయకులు మున్సిపల్ ఎన్నికల్లో పంచే డబ్బులు అవినీతి ద్వారా సంపాదించినవి వాటిని ఓటర్లు తీసుకోవాలని సూచించారు. వారు ఇచ్చే డబ్బులు తీసుకొని బీజేపీ కి ఓటు వేయాలని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో నీతి, నిజాయితీ గల బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ విజయం కొరకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమ ంలో జిల్లా ప్రభారి కాంతరావు ,భీమ్‌గల్ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి పూస రాజు, బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జి మల్కన్నగారి మోహన్,పట్టణ అధ్యక్షుడు కనికరం మధు, యోగేశ్వర నర్సయ్య, సంధ్య రాజు,వివిధ గ్రామ సర్పంచులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 75 వసంతాలు పూర్తి చేసుకున్న భారత రాజ్యాంగం

**సూర్య కామారెడ్డి టౌన్**

భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సంస్కార భారతి కామారెడ్డి శాఖ ఆధ్వర్యంలో కామారెడ్డి లోని శ్రీ సరస్వతి విద్యా మందిర్ పాఠశాలలో రాజ్యాంగంపై బహుళ ఎంపిక ప్రశ్నల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తూ భారత దేశ పౌరులుగా విద్యార్థులందరూ రాజ్యాంగం పట్ల విధేయతను ప్రకటిస్తూ పౌర విధులను పాటించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ నల్లా నాగభూషణం గారు మార్గనిర్దేశనం చేశారు. సంస్కార భారతి కామారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు



శ్రీ విట్టం చిన్న సిద్ధరాములు గారు, రాజ్యాంగం యొక్క మౌలిక స్వరూపాన్ని దాని ఆవశ్యకతను వివరిస్తూ ప్రపంచంలోనే భారత రాజ్యాంగం, భారత ప్రజాస్వామ్యం అత్యున్నత స్థానాన్ని చేరుకోవడానికి ఎంతో మంది కృషి చేశారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా రాజ్యాంగ పరిషత్ అధ్యక్షులు డాక్టర్ రాజేంద్రప్రసాద్ గారి పర్యవేక్షణలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు రచించిన భారత రాజ్యాంగం ప్రపంచంలో ఒక గొప్ప ప్రజాస్వామ్య దేశంగా భారతదేశం ఎదగడానికి దోహదపడిందని గుర్తు చేశారు. సంస్కార భారతి కామారెడ్డి జిల్లా అధ్యక్షులు డాక్టర్ సమ్మిరెడ్డి గారు బహుమతులు పొందిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ పాతూరి సత్య ప్రసాద్ గారు, సంయుక్త ప్రధాన కార్యదర్శి శ్రీ డాక్టర్ నాగపురి రాజు గారు మరియు ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం

**సూర్య,భీమ్‌గల్**



భీమ్‌గల్ పట్టణంలో గురువారం జనసేన పార్టీ నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా, స్థానిక నాయకులు మరియు కార్యకర్తల సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. కార్యాలయాన్ని ముఖ్య అతిథిగా జిల్లా కో ఆర్డినేటర్ మచ్చ సుధాకర్ గారు రిబ్బన్ కట్ చేసి అధికారికంగా ప్రారంభించారు. సమాజంలో మార్పు కోసం, పారదర్శకమైన రాజకీయాల కోసం పవన్ కళ్యాణ్ స్థాపించిన జనసేన పార్టీ ఆశయాలను ప్రతి ఇంటికి చేరుస్తామని జిల్లా కో ఆర్డినేటర్ మచ్చ సుధాకర్ అన్నారు. బాల్కొండ నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమ స్యల పరిష్కారం కోసం ఈ కార్యాలయం ఒక వేదికగా నిలుస్తుందని బాల్కొండ నియోజకవర్గం కో ఆర్డినేటర్ శివసారి ఫణింద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు ముఖ్య నాయకులు గణేష్ తేజ, నవీన్ రెడ్డి, శ్రీనివాస్ డాక్టర్ శ్రీకాంత్ రామావత్, నవీన్ కుమార్, దిలీప్, తిరుపతి గౌడ్, మెస రమేష్, బోదిరే నరేష్, సరిత, సునీత తదితరులు పాల్గొన్నారు.

## సి ఎం కప్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక

**సూర్య మోర్తాడ్**



మోర్తాడ్ మండల కేంద్రం లో ఈనెల 28 నుండి జరగనున్న సీఎం కప్ క్రీడా పోటీలకు మండలం పరిధి లోని ఆయా గ్రామాలలో క్రీడాకారుల ఎంపిక ప్రారంభమైంది. ఇందులో భాగంగా మోర్తాడ్ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో ఖో ఖో, కబడ్డీ, వాలీబాల్ విభాగాలలో పోటీ లను నిర్వహించి, క్రీడాకారులను ఎంపిక చేసారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ భోగ నిత్యనంద్ , ఉపసర్పంచ్ సామ శ్రీనివాస్, హాజరై క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. మండల, జిల్లా, స్థాయిలో మంచి ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయిలో విజయం సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్, పి డి బోనగిరి శ్యామ్, గ్రామ కార్యదర్శి సైఫుద్దీన్, సి ఆర్ పి సాయిరాం, వ్యాయామ ఉపాధ్యాయులు సుమన్, లత ,ప్రేమలత, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

**- వడ్డేపల్లి సర్పంచ్ బొజ్జ అంజయ్య**

**సూర్య నిజాంసాగర్**



జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత రావు సహకారంతో వడ్డేపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని గ్రామ సర్ప ంచ్ బొజ్జ అంజయ్య అన్నారు. గురువారం వడ్డేపల్లి గ్రామపంచా యతీ కార్యాలయంలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సమావే శం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామంలో చేయాల్సిన అభివృద్ధి పనులు, సమస్యల గురి ంచి చర్చించి సర్పంచ్, ఉప సర్పంచ్ తో పాటు వార్డు మెంబర్లు అంతా కలిసి ఏకగ్రీ వంగా పలు తీర్మానాలు చేశారు. అనంతరం గ్రామ సర్పంచ్ బొజ్జ అంజ య్య మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం గ్రామపంచాయతీకి ప్రభుత్వం ద్వారా వచ్చే నిధులతో పాటు, ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు సహకారంతో గ్రామంలో కావలసిన పనుల కోసం నిధులను తీసుకువచ్చే ందుకు కృషి చేస్తాను అన్నారు. గ్రామంలో అవసరమున్న చోట మురికి కాలువలు, సిసి రోడ్లు వేయించేందుకు కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్యే తో పాటు కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున్ ల సహకార ంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తాను అన్నారు. ఈ సమావేశంలో గ్రామ పంచా యతీ కార్యదర్శి సతీష్, ఉప సర్పంచ్ పొట్టోల్ల పోచయ్యతో పాటు వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

## డ్రం సీడర్ తో వరి సాగు లాభాలు

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం పడగల గ్రామంలో రైతు వసంతరావు వ్యవసాయ క్షేత్రంలోని డ్రం లీడర్ ద్వారా పండించిన వరి సాగును ఈరోజు సుస్థిర వ్యవసాయ సాగు క్షేత్రం వారి ఆధ్వర్యంలో పరిశీలించడం జరిగింది. పరిశీలనలో వ్యవసాయ అధికారి బి రాజు సుస్థిర వ్యవసాయ అధికారులు పరిశీలించారు. ఈ సాగు పద్ధతిలో కలుపు విధానంలో పవర్ సీడర్ ద్వారా కలుపు నివారణను డెమో ద్వారా ప్రయోగం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రం సీడర్ ద్వారా రైతులు పంటలను పండించినట్లయితే కూలీల ఖర్చు మరియు యాంత్రికరణ ఖర్చును తగ్గించుకోవచ్చని తెలిపారు. ఒక ఎకరం నారు అయ్యే విత్తనము మూడు ఎకరంలకు డ్రమ్స్ లీడర్ ద్వారా వేసినట్లయితే సరిపోతుందని తెలిపారు. డ్రం సీడర్ ద్వారా విత్తనం వేసినట్లయితే ఎక్కువ స్థాయిలో దిగుబడి పొందవచ్చు అని అన్నారు. దీనివల్ల పురుగులు తెగుళ్ళ నివారణ కూడా చాలా తక్కువ స్థాయిలో ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో సుస్థిర వ్యవసాయ అగ్రమనిస్ట్ భార్గవ్ సీఆర్పీలు శ్రీనివాస్ శ్రీకాంత్ ఏఈఓ సాయిరామరాజు రామ రైతులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు ప్రతిభ పరీక్ష

**సూర్య- బిక్కనూరు**



మండల కేంద్రంలోని ఎస్వీ గార్డెన్స్ లో గురువారం పదో తరగతి విద్యార్థులకు మండల స్థాయి ప్రతిభ పరీక్ష నిర్వహించారు. మండల కేంద్రానికి చెందిన జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్ ఆధ్వర్యంలో ప్రతిభ పరీక్షలను నిర్వహించారు. ఈ పరీక్షకు అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల నుండి సుమారు 420 మంది విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గడ్డం మల్లేష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, వారిని ఉన్నత శిఖరాలకు చేర్చే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన చెప్పారు. మండల స్థాయిలో టాప్‌లో నిలిచిన వారిని ప్రత్యేకంగా సత్కరిస్తామని వెల్లడించారు. ఎంపికైన విద్యార్థులను హైదరాబాద్ లోని ఎన్ఆర్ఎస్సీ విజ్ఞాన ప్రదర్శనకు, అలాగే జీడిమెట్లలోని ఆజాద్ ఇంజనీరింగ్ సందర్శనకు తీసుకెళ్లనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సిఐ సంపత్ కుమార్, ఎంఈఓ రాజా గంగారెడ్డి,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్, ఉపాధ్యాయులు, సిఐ మల్లేష్ స్నేహితులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## పండిత పరిషత్ డివిజన్ క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ టీజీ కామారెడ్డి డివిజన్ క్యాలెండర్ ను గురువారం రోజున జిల్లా విద్యాశాఖ అధికారి రాజు తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కామారెడ్డి డివిజన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సుదర్శన్. రాజయ్య లు మాట్లాడుతూ భాషా పండితుల సమస్యల పరిష్కారం కోసం పండిత పరిషత్ కృషి చేస్తున్నదని పండిత పరిషత్ కృషి ఫలితంగా భాషా పండితులందరికీ పదోన్నతులు లభించాయని అన్నారు. భవిష్యత్తులో పండితుల సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడూ పండిత పరిషత్ ముందు ఉంటుందని తెలిపారు. క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో పండిత పరిషత్ కామారెడ్డి డివిజన్ అధ్యక్షులు సుదర్శన్ రాజయ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు గఫూర్ శిక్ష డివిజన్ ప్రతినిధులు రఫీ. చంద్రశేఖర్ పుల్య నాయక్ శ్యామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ క్రీడలను ప్రారంభించిన సర్పంచ్

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలం శెట్పల్లి గ్రామంలోని ప్రాథమీక ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు గ్రామ సర్పంచ్ అట్టెం శ్రీనివాస్ సీఎం కప్ క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యార్థు లు పాఠశాల స్థాయిక్రీడల్లో మంచి క్రీడా నైపుణ్యం ప్రదర్శించి మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో పాల్గొని గ్రామానికి తల్లి దండ్రులకు,గురువులకు మంచి పేరు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రదా నోపాధ్యాయురాలు వసుధ, అయ్యపల్లి సర్పంచ్ గోనే లింగం, పరుమళ్ళ సర్పంచ్ లావణ్య నరేష్, శెట్పల్లి ఉప సర్పంచ్ మన్నే బాలయ్య,వార్డ్ మెంబర్స్ అంజాగౌడ్,సల్ల మల్లయ్య,మెగ్యానాయక్,పిఈటి సంతోష్, పాఠశాల ఉపాధ్యాయులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## తెలంగాణ మోడల్ స్కూల్లో 6వ తరగతికి దరఖాస్తుల ఆహ్వానం

**- మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రాంప్రసాద్**

**సూర్య , నాగిరెడ్డి పేట్**



తెలంగాణ మోడల్ స్కూల్లో 2026-27 విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో ప్రవేశాలకు ఈనెల 28 నుంచి ఫిబ్రవరి 28వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తుల స్వీకరణకు నోటిఫికేషన్ వెలువడినట్లు. మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రాంప్రసాద్ పత్రిక ప్రకటనలో తెలిపారు. 6వ తరగతిలో నూతన ప్రవేశాలతో పాటు, 7 నుంచి 10వ తరగతి వరకు ఉన్న ఖాళీ సీట్ల భర్తీకి ఈ ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఏప్రిల్ 9 న హాల్ టికెట్ల డౌన్లోడ్ చేసుకునేందుకు అవకాశం కల్పించగా, ఏప్రిల్ 19 పరీక్ష నిర్వహించనున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు పరీక్ష ఫీజుగా రూ.125, మిగతా వారు రూ.200 చెల్లించాల్సి ఉంటుందన్నారు. అర్హులైన విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు.

# వెలుట్ల పేట గ్రామ పంచాయతీ సభ్యులతో సమావేశం

**- మహిళ సర్పంచ్ కొయ్యల వినోద - ఉప సర్పంచ్ రాజు యాదవ్**

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండలంలోని వెలుట్ల పేట గ్రామంలో గురువారం నూతన గ్రామపంచాయతీ సభ్యుల తో మీటింగ్?ను నిర్వహించినట్లు మహిళా సర్పంచ్ వినోద, ఉపసర్పంచ్ రాజు యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి సంబంధించిన పలు ముఖ్య అంశాలపై విస్తృతంగా చర్చించారు. పంచాయతీ వార్డు సభ్యులతో మొట్టమొదటి సమావేశమని మహిళా సర్పంచ్ వినోద అన్నారు, అనంతరం ఉపసర్పంచ్ రాజు యాదవ్ మాట్లాడు తూ ముఖ్యంగా గ్రామ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు,గ్రామంలోని త్రాగునీటి సరఫరా ,



సంబంధిత సమస్యల గురించి చర్చించి, వాటి పరిష్కారాల కోసం మహిళా సర్పంచ్ వినోద తో చర్చించి సభ్యుల ఆమోదం తో తగిన నిర్ణయాలు తీసుకోవడం జరిగిందనీ ఉపసర్పంచ్ రాజు యా దవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళ సర్పంచ్ కొయ్యలవినోద

**ఉప సర్పంచ్:** కర్రీ చెవుల రాజు యాదవ్ **వార్డ్ మెంబర్లు:** కుమ్మరి కేశవ, కరిచేవుల రవి ,చెట్టిపోయిన వీణ, గోనం పోచయ్య, కొర్రి శిరీష ,గండ్ల సాయిరాం ,పెంట అంజయ్య హాజరై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. గ్రామ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా, అన్ని వార్డ్ సభ్యుల సమన్వయంతో పనిచేయాలని ఈ సమావేశంలో నిర్ణయించినట్లు ఉప సర్పంచ్ రాజు యాదవ్ తెలిపారు ఈ కార్యక్రమంలో వెల్లుట్ల పేట కార్యదర్శి, మరియు గ్రామ పరిపాలన అధికారి తోపాటు సిబ్బంది పాల్గొన్నారు

# జాతీయ రహదారుల నిర్మాణం, విస్తరణ పనులకు వేగవంతంగా భూసేకరణ

**-కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

జాతీయ రహదారుల నిర్మాణం, విస్తరణ పనుల కోసం అవసరమైన భూసేకరణ ప్రక్రియను త్వరి తగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. గురువారం తన ఛాంబర్ లో భూసేకరణ అంశంపై సమీక్ష నిర్వహించారు. జాతీయ రహదారి పనులకు అవసరమైన భూసేకరణకు సంబంధించి పెండి ంగ్ లో ఉన్న అంశాలను చర్చించారు. భూము లు కోల్పోయిన వారికి అందించాల్సిన పరిహారం, ఇప్పటికే పూర్తయిన పరిహారం చెల్లింపులు, మార్కెట్ రేటు, భూమి అప్పగించడంలో జాప్యం



జరుగుతున్న చోట అందుకు గల కారణాలు తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. జాతీ య రహదారుల నిర్మాణాలు, విస్తరణ పనుల భూసేకరణ పై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. భూసేకరణ విషయంలో నెలకొని ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించి, జాతీయ రహదారి సంస్థకు భూములు స్వాధీనం చేయాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికా రులు సమన్వయంతో కృషి చేయాలని హితవు పలికారు. ఆర్మూర్ - మంచిర్యాల, మద్నూర్ - రుద్రూర్ - బోధన్ మార్గాల పనుల ప్రగతిని సమీక్షించారు. ఈ సమావేశంలో బోధన్, ఆర్మూర్ సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, కలెక్టరేట్ డీ-సెక్షన్ పర్యవేక్షకులు శ్రీనివాస్, జాతీయ రహదారుల సంస్థ అధికారు లు, ఇంజనీరింగ్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# మైనారిటీ గురుకుల పాఠశాలలో ప్రారంభమైన అడ్మిషన్లు

**-పోస్టర్ ను ఆవిష్కరించిన మండల విద్యాశాఖ అధికారి షౌకత్ అలీ**

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ మండల కేంద్రంలో గల తెలంగాణ మైనార్టీ గురుకుల బాలుర పాఠశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి గాను అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ వెంకట రాములు తెలిపారు.గురువారం పాఠశా లలో నిర్వహించిన కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి షౌకత్ అలీ పాల్గొని అడ్మిషన్ల పోస్టర్ ను ఆవిష్కరించారు.మైనార్టీ వర్గాల వారు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ పిల్లలను పాఠశాలలో చేర్పించాలని సూచి ంచారు. ప్రిన్సిపాల్ వెంకట రాములు మాట్లాడు తూ పాఠశాల ప్రారంభమైన 2017 వ సంవత్స రం నుండి కూడా ఉత్తమ నిర్వహణతో పాటు అద్భుతమైన ఫలితాలను సాధిస్తుందని తెలిపారు. ఇప్పటివరకు పదవ తరగతిలో ప్రతి సంవత్సరం 100% ఉత్తీర్ణత సాధిస్తుందన్నారు. చదువుతో సహ పాఠ్య కార్యక్రమాలలోనూ, క్రీడలలోనూ పాఠశాల స్థాయి నుండి మండల స్థాయి జిల్లా స్థాయిలోనే కాక రాష్ట్రస్థాయిలో కూడా తమ




పాఠశాల విద్యార్థులు సత్తా చాటారన్నారు. తమ విద్యార్థులు పదవ తరగతి తర్వాత ఐఐటి బాసర వంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థలలో ఉన్నత చదువులకు అవకాశం పొందారని చెప్పారు గత రెండు సంవత్సరాలుగా తమ విద్యార్థులు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించబడే చెకుముకి సైన్సు సంబురాలు లోనూ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలోనూ తమ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో పోటీపడి ఉత్తమ స్థానంలో నిలవటం పాఠశాలకు గర్వకారణమన్నారు. తెలంగాణ మైనారిటీ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న తమ పాఠశాలలో ఉత్తమ,నాణ్యమైన విద్యతో పాటుగా ప్రభుత్వం అన్ని రకాల ఉచిత సౌకర్యాలను కల్పిస్తుందని తెలిపారు.వచ్చే 2026-27 విద్యా సంవత్సరానికి గాను ఐదవ తరగతిలో మైనారిటీ పిల్లలకు 30,ఇతరులకు 10 సీట్ల చొప్పున అడ్మిషన్లు ఉన్నాయన్నారు.6,7,8వ తరగతిలలో గత సంవత్సరం మిగిలిన ఖాళీలకై కేవలం మైనారిటీ విద్యార్థులకు మాత్రమే అవకాశం ఉన్నట్లు చెప్పారు.అదేవిధంగా మైనార్టీ గురుకుల కళాశాలలో కూడా ఎంపీసీ,బైపిసి కోర్సులలో అడ్మిషన్లు జరుగుతున్నావని విద్యార్థులు, తల్లిదం డ్రులు ఈ అవకాశాన్ని పూర్తిగా వినియోగించు కోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మధుసూదన్ రావు,సీనియర్ స్కూల్ అసిస్టెంట్ వాహిన్సీద్ సిద్దిఖీ,సదర్ లు ఫరూఖ్,వాహిద్ లు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఖాసిఫ్,మండల యువజన విభాగం అధ్యక్షులు ఖయ్యూం,అర్షద్,మౌల్వి నజీరుద్దీన్ లు పాఠశాల సమన్వయకర్త రామ్ గోపాల్, పాఠశాల,కళాశాల ఉపాధ్యాయ,అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు..

# కేజీబీవీ పాఠశాలను సందర్శించిన కలెక్టర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

జిల్లా కేంద్రంలోని గంగాస్థాన్ లో కొనసాగుతున్న నిజామాబాద్ నార్త్ మండల కస్తుర్బాగాంధీ బాలి కల విద్యాలయాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి గురు వారం సందర్శించారు. డార్మెటరీ, స్టోర్ రూమ్, కిచెన్, తరగతి గదులను పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అని బాలికల ను అడిగి తెలుసుకున్నారు. తరగతి గదులను సందర్శించి ఆయా సబ్జెక్టులపై ప్రశ్నలు వేసి, విద్యార్థినుల సామర్థ్యాన్ని అంచనా వేశారు. కలెక్టర్ తానే స్వయంగా ఉపాధ్యాయురాలిగా మారి, తెలుగు, ఆంగ్లం, హిందీ సబ్జెక్టులలో పలు అంశాలను బోర్డుపై రాసి బాలికలకు బోధిం చారు. తన వెంట తెచ్చిన చాక్లెట్లు, బిస్కెట్లను విద్యార్థినులకు అందించారు. భోజన విరామ సమయంలో పలువురు బాలికలు చెస్ ఆడుతు ఒడాన్ని గమనించిన కలెక్టర్, తాను కూడా వారితో కలిసి నేలపై కూర్చుండి ఎంతో ఆసక్తితో చదరంగం ఆడారు. బాలికలను ఆప్యాయంగా పలకరిస్తూ, ఇష్టపడి చదువుకోవాలని వారిలో స్ఫూర్తిని పెంపొందింపజేశారు. విద్యార్థినుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, క్రమం తప్పకు



ండా ఆరోగ్య పరీక్షలు జరిపించాలని నిర్వాహకు లను ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి పి.అశోక్ తదితరులు ఉన్నారు.

# మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల పత్రాల అందజేత

**సూర్య రెంజల్**



కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్నటువంటి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టుకునే, లబ్ధిదారులకు పట్టాలను పంపిణీ చేసినట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ మొబిన్ ఖాన్ తెలిపారు. మండలంలోని వీరన్న గుట్ట లోని 16 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసినటువంటి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పట్టాలను సర్పంచ్ ఎత్తరి మాధవి సాయిలు ఆధ్వర్యంలో అందజేశారు. నిరుపేదల సొంతింటి కళా నిర్మాణం ఇందిరమ్మ ఇండ్లతో సాధ్యమవుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతుందని నమ్మకం తో ప్రజలు ప్రభుత్వాన్ని గెలిపించారన్నారు. గత ఉమ్మడి రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వ ఆయాంలోనే ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేపట్టుకు నేందుకు నిధులు మంజూరు చేసిందని నిరుపేదలైనటువంటి లబ్ధిదారులు కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కమలాకర్, దండిగుట్ట సర్పంచ్ ధనుంజయ్, పంచాయతీ కార్యదర్శి వెంకటరమణ, ఉప సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు వినోద్, సాయిలు, షౌకత్, బన్సీ నాయక్, సాయిలు, పోచమల్లు, వెంకట్, పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు ,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై ప్రమాదకరంగా ఉన్న మర్రి కొమ్మలను తొలగించిన ఎస్సై

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండల కేంద్రంలోని కేకేవై రహదారిపై ప్రమాదకరంగా ఉన్న భారీ మర్రి చెట్టు కొమ్మలను గురువారం ఎస్సై దీపక్ కుమార్ తీసివేయించారు. గత సంవత్సరం 2025 డిసెంబర్ 30 న లింగంపేట్ మండల కేంద్రంలోని బీసీ హాస్టల్ ముందర భారీ మర్రి చెట్టు కొమ్మ విరిగిపడి ఐలాపూర్ గ్రామానికి చెందిన మేకల రాములు తన ద్విచక్ర వాహనంపై వెళు తుండగా ముంగట వెళుతున్న లారీకి మర్రి కొమ్మ తగలడంతో మర్రి కొమ్మ విరిగి వెనకాల ద్విచక్ర వాహనంపై వస్తున్న అతనిపై పడే గ్రామంలో అతను చాకచక్యంగా తప్పించుకొని ప్రాణాపాయస్థితి నుండి బయటపడ్డాడు.ఇట్టి విషయం తెలుసుకుని స్పందించిన ఎస్సై దీపక్ కుమార్ ఆర?ండ్బి అధికారాలతో మాట్లాడి కేకేవై రోడ్డుపై ఉన్న ప్రమాదకర భారీ మర్రి చెట్టు కొమ్మలను తీసి వేయించారు.కేకేవై రోడ్డుపై ఉన్న భారీ మర్రి చెట్టు కొమ్మలను తొలగించిన ఎస్సై దీపక్ కుమార్ ను లింగంపేట్ గ్రామస్తులు అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.గత 8 సంవత్సరాల క్రితం సురాయిపల్లి గ్రామానికి చెందిన విట్టల్ రెడ్డి లింగంపేట్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా ప్రాంతంలో మర్రి చెట్టు విరిగిపడి మృతి చెందిన విషయాన్ని వారు గుర్తు చేశారు.మర్రి చెట్ల కొమ్మల క్రింది నుంచి నడవాలన్న,ద్విచక్ర వాహనంపై వెళ్లాలన్న గ్రామస్తులం భయాందోళనకు గురయ్యామని ఇప్పుడు నిర్భయంగా కేకేవై రోడ్డుపై వెళ్తున్నామని గ్రామస్తులు పేర్కొన్నారు.

# రైతుసంక్షేమ పథకాల లబ్ధి కోసం ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరి

**- మండల వ్యవసాయ అధికారి సాయికిరణ్**

**సూర్య, నాగిరెడ్డి పేట్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు లకు సంక్షేమం కోసం అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాల లబ్ధి పొందాలంటే రైతులందరూ తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీ చేయిం చుకోవాలని మండల వ్యవసాయ అధికారి సాయికిరణ్ అన్నారు. గురువారం మండలంలోని మాసానిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ రైతులతో ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్ర మాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వ్యవసా య విస్తరణాధికారుల ద్వారా లేదా సమీపంలోని మీ-సేవా కేంద్రాల ద్వారా రైతు రిజిస్ట్రీ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం-కిసాన్, రైతు సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందాలంటే రైతు రిజిస్ట్రీ నమోదు తప్పనిసరి అన్నారు. రైతు రిజిస్ట్రీలో నమోదు చేయని రైతులకు భవిష్యత్తులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల లబ్ధి అందకుండా పోయే అవకాశం ఉందని తెలియజేశారు. రైతులు అందరూ రిజిస్ట్రీ చేయించుకోవాలని కోరారు. ఈ ప్రక్రియ పూర్తిగా రైతుల సంక్షేమం కోసమేనని, ఎటువంటి అపోహలు అవసరం లేదన్నారు. మండలంలోని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వెంటనే రైతు రిజిస్ట్రీ నమోదు చేసులు తమ ఆధార్ కార్డు, పట్టాదారు పాస్బుక్, భూ వివరాలు, బ్యాంక్ ఖాతా వివరాలు తీసుకుని రిజిస్ట్రీ చేకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ దివ్య, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# మండల సమాఖ్యల ద్వారా బస్సులు కొనుగోలు చేస్తాం

**- కొనుగోలు చేశాక బస్సు లను ఆర్టీసీకి అద్దెకు ఇస్తాం - జిల్లా అడిషనల్ డీఆర్ డీవో విజయలక్ష్మి**

**సూర్య, నాగిరెడ్డి పేట్,**

ఐకేపీ మండల సమాఖ్య ల ద్వారా జిల్లాలో బస్సులు కొనుగోలు చేయనున్నట్లు, కొనుగోలు చేసిన బస్సులు ఆర్టీసి కి అద్దెకు ఇవ్వనున్నామని జిల్లా అడిషనల్ డీఆర్ డీవో విజయలక్ష్మి తెలిపారు. ఆమె గురువారం నాగిరెడ్డిపేట్ ఐకేపీ కార్యాలయంలో నిర్వహించిన మండల సమాఖ్య సమావేశంలో పాల్గొన్నారు, ఐకెపీ కార్యాలయాన్ని తనిఖీ చేశారు.అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడారు. జిల్లాలోని 22 మండలాల్లో మండల సమాఖ్య ద్వారా మండలానికి ఒకటి చొప్పున పల్లె వెలుగు బస్సు ను కొనుగోలు చేయనున్నని ఆమే తెలిపారు. ఒక్కో బస్సు ధర 37 లక్షల రూపాయలు ఉంటుందని, బస్సుల కొనుగోలు కోసం ఒక్కోక్క మహిళా సమాఖ్యకు ప్రభుత్వం 30 లక్షల రూపాయల చొప్పున మంజూరు చేసిందని, మిగతా 7 లక్షల రూపాయలను ఆయా మండల సమాఖ్య నిధుల ద్వారా చెల్లించాల్సి ఉంటుందని ఆమె తెలిపారు.



ఈ బస్సులను ఆర్టీసీకి అద్దెకు ఇవ్వడం ద్వారా ప్రతినెల ఆయా మండల సమైక్యకు 70 వేల రూపాయలు అద్దె వస్తుందని ఆమె తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో 14,359 డ్వాక్రా సంఘలకు 789.13 కోట్ల రూపాయలు రుణాలు అందించే లక్ష్యం కాగా, ఇప్పటివరకు జిల్లాలో 9,199 సంఘాలకు 727.30 కోట్ల రూపాయలు రుణాలు అందించినట్లు ,92 శాతం లక్ష్యాన్ని పూర్తి చేసినట్లు ఆమె తెలిపారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో ఐకెపి ద్వారా జిల్లాలో 179 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి 35,002 మంది రైతుల నుంచి 15 లక్షల 36 వేల 630 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు, కొనుగోలు చేసిన ధాన్యానికి రూ" 367.04 కోట్లు రైతులకు అందజేసినట్లు ఆమె తెలిపారు. జిల్లాలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల 4.92 కోట్ల రూపాయలు మహిళా సంఘాలకు లాభం వస్తున్నట్లు ఆమె తెలిపారు.ఐకేపీ గ్రామ సంఘాల ద్వారా నాటు కోళ్ల పెంపకం, గొర్రెల పెంపకం యూనిట్లకు రుణాలు అందజేస్తున్నట్లు ఆమె తెలిపారు. అలాగే మండల సమైక్య ఆధ్వర్యంలో గాంధారి మండలంలోని జువ్వాడి గ్రామంలో సోలార్ ప్లాంట్ ఏర్పాటు కోసం భూమి పూజ చేసినట్లు తెలిపారు. నాగిరెడ్డిపేట మండలంలోని మాల్తు మ్మెద శివారులో పెట్రోల్ బంకు ఏర్పాటు చేయనున్ననీ ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో డీపీఎం ఐబి శ్రీనివాస్, స్థానిక ఏపిఎం రాం నారాయణ గౌడ్,సీసీ లు దత్తు, రమేష్, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు-2026ను పురస్కరించుకొని జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యం లో కామారెడ్డి జిల్లా రామారెడ్డి మరియు దోమ కొండ మండలాల్లోని పలు పాఠశాలలు, జూనియర్ కళాశాలలో రహదారి భద్రతపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు జెడ్పిహెచ?స్ ఉప్పల్వాయి, జెడ్ పి హెచ్ ఎస్ పోసానిపేట, జెడ్ పి హెచ్ ఎస్ రామారెడ్డి, సోషల్ వెల్ఫేర్ పాఠశాల దోమకొండ మరియు జూనియర్ కళాశాల దోమకొండలో నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా సహాయక మోటార్ వాహనాల తనిఖీ అధికారులు శ్రవణ్, ఇర్షాద్, శంకర్, రఫీ మరియు స్నిగ్ధ



మాట్లాడుతూ ప్రతి విద్యార్థి రహదారి భద్రతపై అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరమని తెలిపారు. పాదచారులుగా నడిచే సమయంలో, బస్సులు ఇతర వాహనాల్లో ప్రయాణించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు సరళమైన భాషలో వివరించారు. అలాగే ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలనే బాధ్యతాయుతమైన అలవాటు అలవర్చుకోవాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి సహాయం చేసే గుడ్ సమారిటన్?లకు ప్రభుత్వం కల్పిస్తున్న చట్టపరమైన రక్షణలు ప్రోత్సాహకాల గురించి కూడా విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులతో రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. చిన్న వయసులోనే రహదారి భద్రతపై అవగాహన కల్పిస్తే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని అధికారులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో సహాయక మోటార్ వాహనాల తనిఖీ అధికారులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ యూనివర్సిటీ డిగ్రీ సెమిస్టర్ ఫలితాలలో సాందీపని కళాశాల ప్రభంజనం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్రంలోని కామారెడ్డి జిల్లా తెలంగాణ యూనివర్సిటీ నిన్న ప్రకటించిన సెమిస్టర్ 1, 3 మరియు 5 ఫలితాలలో సాందీపని డిగ్రీ కళాశాల అత్యుత్తమ ఫలిఏతాలను, ర్యాంకులను సాధించింది.సెమిస్టర్ -1బి కామ్ సి ఎ విభాగంలో ఫర్హానా బేగం 9.88 ఎస్ జి పి ఏ బి బి ఏ విభాగంలో ఎస్. ప్రత్యూష మరియు ఎం. అక్షిత్ రెడ్డి 9.6 ఎస్ జి పిసెమిస్టర్ -3 బీఎస్సీ ఎన్ జెడ్ సివిభాగంలో అఫెరా మలక్ 9.72 ఎస్ జి పి ఎసెమిస్టర్ - 5 బీకాం సీఏ విభాగంలో నాదేరా షిఫా 9.72 ఎస్ జి పి ఎ ముస్కాన్ ఫాతిమా 9.60ఎస్ జి పి ఎ మొదలైన అత్యుత్తమ మార్కులను సాధించి యూనివర్సిటీ టాపర్లుగా నిలిచారు.

అలాగే తెలంగాణ యూనివర్సిటీ పరిధిలో అత్యధిక ఉత్తీర్ణత శాతాన్ని నమోదు చేశారు. సుమారు 600 మందికి పైగా వివిధ సబ్జెక్టులలో 10/10 గ్రేడ్ మార్కులను సాధించారు. అత్యుత్తమ ర్యాంకులను సాధించిన విద్యార్థినీ విద్యార్థులను సాందీపని డిగ్రీ కళాశాల డైరెక్టర్ ఆర్ హరిస్మరణ్రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ వా.సాయిబాబు అకాడమిక్ ఇంచార్జ్ బి. మనోజ్ కుమార్, ఉపన్యాసకులు మరియు విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.

# బి జె పి కార్యాలయంలో మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం

**- ముఖ్య అతిథులుగా విక్రమ్ రెడ్డి - జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు**

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి బీజేపీ కార్యాలయం లో గురువారం జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఇంచార్జి విక్రమ్ రెడ్డి , జిల్లా అధ్యక్షులు నీలం చిన్నారాజులు పాల్గొన్నారు ఈ సమావేశం కు వచ్చి అభ్యర్థులకు దిశ నిర్ద్వేశం చేశారు. బిజెపి రాష్ట్ర నాయకులు పైడి ఎల్లారెడ్డి ని మున్సిపల్ ఎన్నికల్లో అభ్యర్థులను గెలిపించే బాధ్యత వీరిదే నని పూర్తి బాధ్యత వారి భుజస్కందాలపై పెట్టిన ట్లు తెలియజేశారు. ప్రతి వార్డ్ కు ఇంచార్జి లను నియమించి ఈ నెల 23 తేదీ నుండి ప్రతి వార్డ్ లో సమావేశం చేయాలనీ ఇంచార్జి ల కు తెలియజేసారు. ఎల్లారెడ్డి లో ఈసారి బిజెపి జెండా ఎగిరే అవకాశం ఉన్నందున పక్కా ప్రణాళిక తో పని చేయాలనీ సంకల్పం చేశారు. అతి త్వరలో పెద్ద ఎత్తున సభ నిర్వహించిగత ప్రభుత్వం బారాస నిర్లక్ష్యం , కాంగ్రెస్ 6 గ్యార ంటీలు అమలు చేయడం లో విఫలం అయి ఓట్లకు కొరకు వచ్చినప్పుడు వారిని ఎండగట్టాలి పట్టణ కేంద్రం లో మొత్తం వచ్చే నిధులు కేంద్రా నివి, రాష్ట్ర ప్రభుత్వం ఒక్క పైసా కూడా ఇవ్వడం లేదు నాని అన్నారు ప్రజలు గమనించాలని ఈ సందర్భంగా వారు కోరారు.ఈ కార్యక్రమం లో జిల్లా జనరల్ సెక్రె టరీ రవీందర్ రావు , మాజీ మంత్రి వర్యులు నేరెళ్ల ఆంజనేయులు,రాష్ట్ర నాయకులు మర్రి బాలకిషన్, జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని దేవేందర్, పట్టణ అధ్యక్షులు ఆగల్ దివిటి రాజేష్, మండల అధ్యక్షులు పెద్దేడ్ల నర్సింలు,ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి, సాయిరెడ్డి, ఎస్ ఎన్ రెడ్డి, సతీష్, మాజీ ఎంపీపీ నక్క గంగాధర్, అశోక్, రాములు, బాలయ్య, రమేష్, శివ కుమార్, రాజు, నాయకులు పాల్గొన్నారు. అనంతరం కార్యక్రమం లో 5వార్డ్ నుండి సాయిబాబా, 12వార్డ్ రవి, 11 వార్డు నుండి గంగామణి గారిని పార్టీ లో చేర్చుకుని కండువా కప్పి ఆహ్వానించారు

## వ్యాపారవేత్త ముత్యపు వీరేశలింగం గుప్త ను పరామర్శించిన

**-రాష్ట్ర బిజెపి నాయకులు పైడి ఎల్లారెడ్డి, తో పాటు ఎల్లారెడ్డి బిజెపి నాయకులు**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో 10వ వార్డుకి చెందిన ప్రముఖ వ్యాపా రవేత్త ముత్యపు వీరేశలింగం గుప్త సతీమణి అంజమ్మ మంగళవారం హార్ట్ ఎటాక్ తో పరమపదించినారు ఈ విషయం తెలుసుకొని గురువారం ఎల్లారెడ్డి బిజెపి నాయకుల ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకులు డా పైడి ఎల్లారెడ్డి వారితో పాటు స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ బాలకిషన్ మండల అధ్యక్షులు పెద్దోళ్ళ నర్సింలు పట్టణ అధ్యక్షులు రాజేష్ లు పరామర్శించారు బిజెపి నాయకులు మాట్లాడుతూ వ్యాపారవేత్త ముత్యం వీరేశలింగం గుప్తకు మనోధైర్యాన్ని కల్పించారు,ఈ ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు పాల్గోన్నారు.

## పూరపాలకలో బారాసా పార్టీ నాయకుల ప్రచారం జోరు

**-12 వార్డులు గెలుపే లక్ష్యం -మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్**

**సూర్య ఎల్లారెడ్డి**



12 వార్డుల్లో ఎల్లారెడ్డి పురపాలక పట్టణంలో నిరుపే లక్ష్యం విషయంగా పయనిస్తున్న బారాస పార్టీ, నాయకులు మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఎల్లారెడ్డి పట్టణంలోని పలు వీధుల్లో ముమ్మరంగా ప్రచారం నిర్వహించి బారాస పార్టీ కార్యకర్తలు నాయకులను గెలిపించి ఎల్లారెడ్డి గడ్డపై బారాస పార్టీ జెండా ఎగురవేయాలని ప్రచారం ముమ్మరంగా కొనసాగించారు.ఎల్లారెడ్డి మున్సిపల్ ఎన్నికల సందర్భంగా 8వ 9వ వార్డులలో ప్రచారం నిర్వహించిన ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ అదేవిధంగా ఇంటింటికి వెళ్లి ప్రచారం చేస్తూ కాంగ్రెస్ బాకీ కార్డులను పంపిణీ చేశారు. కాంగ్రెస్ వాళ్లు ఇంటికొచ్చి ఓటు అడిగితె ఈ బాకీ కార్డు చూపించి ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి ఆ తర్వాత ఓటు అడగాలని సూచించారు. గత ప్రభుత్వంలో కేసీఆర్ నాయకత్వంలో ఎల్లారెడ్డి పట్టణంలో జరిగిన అభివృద్ధి మరియు ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను గుర్తు చేస్తూ కారు గుర్తుకు ఓటు వేసి బిఆర?స్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.మాజీ ఎమ్మెల్యే వెంట బిఆర?స్ పార్టీ మండల అధ్యక్షుడు, లింగంపేట మాజీ ఎంపీపీ ముదాం సాయిలు, జలంధర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఆదిమూలం సతీష్ గుప్త, మాజీ ఉపసర్పంచ్ సత్తయ్య, సల్ల వెంకటేశం, అబ్దుల్ రజాక్, నాగిరెడ్డి పట నాయకులు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి మున్సిపాలిటీ సుందరీకరిస్తా

**-ప్రతి వార్డులో సిసి రోడ్లు, -మురికి కాలువల నిర్మాణాలు**
**-గజమాలతో స్వాగతించిన కార్యకర్తలు**
**-కుల సంఘాల అభివృద్ధికి ఐదు లక్షల చొప్పున ప్రోస్టింగ్ కాపీలు అందజేత.**
**-ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు**

**సూర్య ఎల్లారెడ్డి 04**



ఎల్లారెడ్డి మున్సిపాలిటీ నీ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకొని రాష్ట్రంలో చరిత్ర సృష్టిస్తారని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు అన్నారు. గురువారం ఎల్లారెడ్డి మున్సిపాలిటీలో వివిధ వార్డులలో ఉదయం, సాయంత్రం పర్యటించి ప్రజలతో ప్రత్యేకంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని అక్కడికక్కడే కొన్ని సమస్యలను పరిష్కరించి మిగతా సమస్యలను అధికారులకు తెలిపి నివేదికలు తయారు చేసి ఇస్తే వెంటనే నిధులు విడుదల చేసి అభివృద్ధి కి నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభిస్తామని తెలిపారు. కుల సంఘాల అభివృద్ధికి ఐదు నుంచి మూడు లక్షల వరకు నిధులు విడుదల చేస్తూ ప్రొజిటింగ్ కాపీలను కుల సంఘాల వారికి అందించారు అనంతరం జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి పనులు నాణ్యతగా చేపట్టాలని కాంట్రాక్టర్కు సూచించారు దీంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోని ఎల్లారెడ్డి మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని. గత పాలకులు ఎల్లారెడ్డి అభివృద్ధిని పట్టించుకోలేదని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రతిపక్షాలకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల తోనే ప్రజలు ఆనందంతో ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు వినోద్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్లు సత్యనారాయణ, పద్మ శ్రీకాంత్, మాజీ సొసైటి వైస్ చైర్మన్. మత్త మాల ప్రశాంత్ గౌడ్, నునుగొండ శ్రీనివాస్, గాదె తిరుపతి, విద్యాసాగర్, సయ్యద్ మీర్ అరీఫ్, గఫర్, అశోక్, అరుణ, స్వరూప, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు